



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
డిసెంబర్ 9, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 10 | వెల 4/-


## 8 నెలల్లో ఇంటింటికీ ఇంటర్నెట్



రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలకు హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ తీసుకొస్తాం

టీ-ఫైబర్ ఆధ్వర్యంలో తక్కువ ధరకే టీవీ, ఇంటర్నెట్, ఫోన్ సేవలు అందిస్తాం

ప్రయోగాత్మకంగా 3 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవల ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్‌బాబు

అది చార్జిషిట్ కాదు..

## పదేళ్ల పాలన డిశ్చార్జ్ రిపోర్ట్

బీఆర్ఎస్ చార్జిషిట్‌పై మంత్రి పొంగులేటి ఫైర్

రాష్ట్రాన్ని గాడిన పెట్టడంలో ప్రజా ప్రభుత్వం విజయం సాధించింది

అధికారాన్ని కోల్పోయిన నేతలు ఇష్టానుసారం మాట్లాడుతున్నారు



## తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ నేడే

సాయంత్రం 6.05కు లక్ష మంది మహిళలతో సీఎం రేవంత్ సభ

ముగియనున్న ఉత్సవాలు.. అనంతరం సీఎం రేవంత్ బహిరంగ సభ

నేటితో ముగియనున్న ప్రజా విజయోత్సవాలు



# ఎయిర్‌షో అద్భుతం



9 విమానాలు..

అరగంటపైగా విన్యాసాలు

మంత్రులతో కలిసి తిలకించిన సీఎం రేవంత్

షోను ప్రారంభించి, మంత్రులతో కలిసి తిలకించిన సీఎం రేవంత్

హైదరాబాద్, డిసెంబరు 8 : ఒక విమానానికి మరో విమానం తాకుతుందేమో అన్నట్టుగా అత్యంత సమీపంలో తొమ్మిది విమానాలు గాల్లో వరుసగా ఎగురుతుంటే? పైగా రేఖామాత్రంగానైనా దూరంగా జరగకుండా ఆదే సామిప్యతను కొనసాగిస్తూ ఒక్కసారిగా అన్నీ నేలను తాకుతాయేమో అన్నట్టుగా కిందకు దూసుకొచ్చి.. మళ్లీ గాల్లోకి లేస్తే? అదే వేగంతో రౌండ్ రౌండ్‌గా చక్కర్లు కొడితే? ఇదంతా మన కళ్ల ముందే జరిగితే? అదెంతత గొప్ప అనుభూతో కదా! ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం హుస్సేన్‌సాగర తీరాన నిర్వహించిన 'ఎయిర్ షో'ను చూసి జనం కాసేపు తమను తామే మరిచిపోయారు. కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులతో కలిసి ఎయిర్‌షోను ప్రారంభించి, వీక్షించారు. అరగంటకు పైగా సాగిన ఎయిర్ షోలో భారత వాయుసేనకు చెందిన సూర్యకిరణ్ ఏరోబాటిక్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి బృందానికి చెందిన తొమ్మిది హాక్ ఎంకే 132 విమానాలు చేసిన విన్యాసాలు ఔరా అనిపించాయి. ఆదివారం కావడంతో వీక్షించేందుకు వచ్చిన జనంతో హుస్సేన్‌సాగర్, నెక్లెసరోడ్డు, ఎన్టీఆర్ మార్గ్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. ఎయిర్‌షో భాగంగా విమానాలు త్రివర్ణ పతాకంలోని రంగులను విరజిమ్మాయి! ఒక్కసారిగా నింగి మూడు రంగుల జెండా రూపును సంతకరించుకోవడంతో వీక్షకుల మనసు దేశభక్తితో ఉప్పొంగి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు! విన్యాసాల్లో భాగంగా రెండు విమానాలు ప్రేమ చిహ్నాన్ని (లవ్ సింబల్) వేయగా మరో విమానం బాణం గుర్తుతో మధ్యలోంచి దూసుకెళ్లడంతో వీక్షకులు ఈలలు వేశారు. ఎయిర్‌షో నిర్వహించిన ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ బృందానికి రేవంత్ అభినందనలు తెలిపారు. ప్రజా విజయోత్సవాల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, కళలు.. ఆధునిక నృత్యరీతులను ప్రజలు ఆసక్తిగా

(మిగతా 2వ పేజీలో)

## విగ్రహ మార్పు

# మూర్ఖత్వం




ఇలా మార్పులు చేసుకుంటూ పోతే ఎలా?

ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా?

అసెంబ్లీ, మండలిలో ప్రజా గొంతుకలు కావాలి

రైతు భరోసా, బోనస్, మాఫీపై నిలదీయాలి

ఫిబ్రవరిలో బీఆర్ఎస్ బహిరంగ సభ: కేసీఆర్

ఫాంహౌస్‌లో బీఆర్ఎస్‌ఎల్పీ భేటీ.. దిశానిర్దేశం

కాంగ్రెస్ హామీల అమలుపై పోరాడతాం

ప్రజాప్రతినిధుల నిర్బంధాన్ని ప్రశ్నిస్తాం: కేటీఆర్


హైదరాబాద్, డిసెంబరు 8 : తెలంగాణ తల్లి విగ్రహం రూపాన్ని మారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తప్పుబట్టారు. ఇదొక మూర?పు చర్య అని అన్నారు. ప్రభుత్వాలు చేయాల్సిన పనులు ఇవేనా? అని ప్రశ్నించారు. సోమవారం అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఆదివారం ఎర్రవెల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎసఎల్పీ సమావేశం నిర్వహించారు. శాసనసభ, శాసనమండలిలో పార్టీపరంగా చర్చించాల్సిన అంశాలపై ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు ఆవశ్యకత, పరిస్థితులను అందరికీ తెలియజేయాలని సూచించారు. ఆనాడు తెలంగాణ తల్లి విగ్రహం నింపిన స్ఫూర్తి గురించి తెలియజెప్పాలన్నా రు. మార్పులు చేసుకుంటూ పోతే ఎలా? అని ప్రశ్నించారు. ఫార్మా సిటీని ఎందుకు ప్రతిపాదించామన్న దానిపై పారిశ్రామికవేత్తల అభిప్రాయాలను వివరించాలన్నారు. కాంగ్రెస్ నిర్బంధ పాలన, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల

(మిగతా 2వ పేజీలో)

## సరిహద్దు భద్రతకు

# యాంటీ-డ్రోన్ యూనిట్

కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి



జోద్‌పూర్: మన దేశ సరిహద్దులను శత్రుదుర్భే ద్యంగా మార్చడానికి చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. సరిహద్దుల్లో సమగ్ర యాంటీ-డ్రోన్ యూనిట్ ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. శత్రుదేశాల నుంచి డ్రోన్లు, మానవ రహిత వైమానిక

(మిగతా 2వ పేజీలో)

# నేటి నుంచి అసెంబ్లీ



అస్త్రశస్త్రాలతో సిద్ధమైన అధికార, విపక్షాలు

4 నుంచి 7 రోజుల పాటు సమావేశాలు నిర్వహించే అవకాశం

ఏడాది పాలన ఫలితాలను ప్రజల ముందుంచే యత్నం చేయనున్న అధికార పార్టీ

ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపేందుకు సిద్ధమవుతున్న ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ

హామీలపై నిలదీయాలని బీఆర్ఎస్‌ఎల్పీ భేటీలో కేసీఆర్ దిశానిర్దేశం

ప్రభుత్వ వైఫల్యాలే ఎజెండాగా కమలదళం సిద్ధం.. హైదరాబాద్ అభివృద్ధిపై చర్చ కోరనున్న మజ్లిస్

ఆర్‌వోఆర్-2024, హైడ్రా చట్టాలకు సభ ఆమోదం..

మహిళా యూనివర్సిటీ, బాసర ట్రిపుల్‌ఐటీ బిల్లులపైనా చర్చ

హైదరాబాద్: రాష్ట్ర అసెంబ్లీ శీతాకాల సమావేశాలు నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. సోమవారం ఉదయం 10:30 గంటలకు శాసనమండలి, శాసనసభ భేటీకానున్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన వేళ జరుగుతున్న ఈ సమావేశాలు వాడివేడిగా జరిగే అవకాశం కనిపిస్తోంది. అధికార కాంగ్రెస్ పార్టీతోపాటు ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్, బీజేపీ కూడా అస్త్రశస్త్రాలను, వ్యూహాలను సిద్ధం చేసుకున్నాయి. గత ఏడాది కాలంలో రాష్ట్రంలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ఇతర కార్యక్రమాలను ప్రజల ముందుంచేందుకు అధికార కాంగ్రెస్ సిద్ధమైంది. అదే సమయంలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పులను ఎత్తిచూపడం, అప్పటి రుణాలను తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేయాల్సి వస్తోందని ప్రజల్లోకి తీసుకెళ్లడం లక్ష్యంగా వ్యూహాలు పన్నుతోంది. మరోవైపు గత ఏడాది కాలంలోని రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తి చూపడం, హామీల అమలుపై నిలదీయడమే ఎజెండాగా ప్రతిపక్షాలు సభకు హాజరుకానున్నాయి. రైతు రుణమాఫీ జరిగిన తీరు, రైతు భరోసా ఇవ్వకపోవడం, ధాన్యం కొనుగోళ్లు, ఆరు గ్యారంటీల అమలు, ఫోన్ ట్యాపింగ్, లగచర్ల ఘటన, గురుకులాల్లో ఫుడ్ పాయిజనింగ్ తదితర

(మిగతా 2వ పేజీలో)



## పచ్చిపాల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బికేయాదవ్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బద్దుల మురళీకృష్ణ యాదవ్

వార్త మిర్రర్, సంస్థాన్ నారాయణపురం : సంస్థాన్ నారాయణపూర్ మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పచ్చిపాల (చిన్న) పాపయ్య కూతురు ప్రియాంక- శివ రాజ్ యాదవ్ వివాహం గుడిమల్కాపురంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి బి కె యాదవ్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బద్దుల మురళీ కృష్ణ యాదవ్, అనంత్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ సమర సింహ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ నల్లబోతు చైతన్య యాదవ్, మహిపాల్ రెడ్డి లు పాల్గొని నూతన వధువరుల ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో చిలుకం వెంకటేష్, శరత్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అగ్రవర్ణాలు తమ వాటాలను తాము అనుభవిస్తూనే, బీసీ, ఎస్సీ, ఎస్టీ ల వాటాలను కూడా అనుభవించడం న్యాయమేనా?

**ఇంటికొకరు ఉద్యమిస్తే రాజ్యాధికారాన్ని బీసీలకు బహుమతిగా ఇస్తాం...**

**75 ఏళ్లు గడిచినా చట్టసభల్లో రిజర్వేషన్లకు నోచుకోని బీసీలు ...**

**తెలంగాణలో రానున్నది బీసీల రాజ్యమే..**

**దాసు సురేశ్, వ్యవస్థాపక అధ్యక్షులు - బీసీ రాజ్యాధికార సమితి**



సిద్దిపేట వార్తా మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్) : ఊరికి ఒకరు కలిసి వస్తే రాష్ట్రంలో, దేశంలో రాజకీయ పార్టీలకు బీసీల పట్ల అనివార్యత సృష్టిస్తామని., ఇంటికొకరు కలిసి వస్తే రాజ్యాధికారాన్ని అట్టడుగు వర్గాల చేతిలో బహుమతిగా అందిస్తామని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేశ్ పిలుపునిచ్చారు.. బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి మెదక్ జిల్లా కన్వీనర్ ముదిగొండ శ్రీనివాస్ నేతృత్వంలో సిద్ధిపేట లోని మార్కండేయ స్వామి భవన్ నందు నిర్వహించిన జిల్లా వ్యాప్త ముఖ్య నాయకుల రౌండ్ టేబుల్ సమావేశానికి దాసు సురేష్ ముఖ్య అతిధిగా విచ్చేసారు.. ప్రత్యేక ఆహ్వానితులుగా బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాసు రామ్ నాయక్ మరియు బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడన మరియు మాజీ సిద్ధిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి శ్రీనివాస్ విచ్చేసారు .అట్టడుగు వర్గాలు బీసీలు రాజ్యాధికారం కోసం పోరాడకపోవడం వల్లనే అగ్రవర్ణాల అజమాయిషి కొనసాగుతుందని., అధికారం కోసం బీసీలు తిరగబడితే అనివార్యంగా అగ్రవర్ణాలు వారి కుర్చీలు ఖాళీ చేసే రోజు ఎంతో దూరంలో లేదని దాసు సురేష్ పేర్కొన్నారు.. అగ్రవర్ణాల ప్రజలు తమ వాటాను తాము అనుభవించుకుంటూనే బీసీ ఎస్సీ ఎస్టీల వాటాను కూడా అనుభవిస్తామనడం ఏ మేరకు సమంజసం ఉన్నారు.. ఇకపై అగ్రవర్ణాల వాటా అగ్రవర్ణాలు., అట్టడుగు వర్గాల వాటా అట్టడుగు వర్గాలు అనుభవించేలా సామాజిక న్యాయాన్ని సాధిస్తామన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఉపకరించే విధంగా తమిళనాడు తరహాలో రాష్ట్రంలో ఈ డబ్ల్యు ఎస్ రిజర్వేషన్ల అమలును రద్దు చేయాలని కోరారు. బీసీలు సమర్థమైన నాయకులను తయారు చేసుకోకపోవడం, నిర్ణయాలు జరిగే అసెంబ్లీ పార్లమెంటులలో ఈ వర్గాలు లేకపోవడం వల్లనే ఇటువంటి దారుణాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. యువత మహిళలు రాజకీయాల్లోకి రానంతవరకు ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగుతాయని తెలిపారు.. ఈ పరిస్థితులను అధిగమించేలా ఇప్పటికే క్షేత్రస్థాయిలో బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేస్తూ అన్ని జిల్లాలలో నాయకత్వ నిర్మాణాన్ని చేపట్టామని,యువ నాయకులను,మహిళలనుప్రోత్సహిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో వారిని పోటీకి దింపనున్నామన్నారు. ఎటువంటి ప్రాతిపదిక లేకుండా అశాస్త్రీయంగా, అన్యాయంగా పార్లమెంటులో అగ్రవర్ణ ఆధిపత్య పార్టీల ఆమోదంతో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు దొడ్డిదారిన పార్లముంటులో ప్రవేశించాయని బహుజన ముక్తి పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు దాసు రామ్ నాయక్ పేర్కొన్నారు. 103వ రాజ్యాంగ సవరణ ద్వారా 2019లో ప్రవేశపెట్టిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల ద్వారా నేడు అట్టడుగు వర్గాలకు విద్య ఉద్యోగ అవకాశాలు అందక యువత నైరాశంలోకి నెట్టబడి పరిస్థితులు దయనీయంగా మారాయన్నారు. 8 లక్షల పైబడిన సంపాదన ఉన్న బీసీ వర్గాలను క్రిమి లేయర్ గా అభివర్ణిస్తు వారిని రిజర్వేషన్లకు దూరం చేస్తూ 8 లక్షల సంపాదన ఉన్న అగ్రవర్ణ విద్యార్థులను మాత్రం కేంద్ర ప్రభుత్వం పేదవారుగా పరిగణించడం ఏ మేరకు సమంజసం అని బ్లూ ఇండియా పార్టీ అధ్యక్షులు బొంగు ప్రసాద్ గౌడ్ ప్రశ్నించారు .. బీసీల ఓట్లను బయటకు పోకుండా కట్టడిచేసేలా వ్యూహాలను రచిస్తామన్నారు .. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట స్థానిక బీసీ నాయకులు ప్రొఫెసర్ కృష్ణ దయాసాగర్, ప్రొఫెసర్ నాగేశ్వరరావు, వాల్మీకి బోయ నాయకులు రాములు ముదిగొండ శ్రీనివాస్, యువ నాయకులు గుండు రవితేజ వెంకటేశం, సిద్దిపేట రజక సంఘం నాయకులు శ్రీనివాస్, వీరభద్ర, సంచార కులాల అధ్యక్షులు శంకర్, గంగపుత్ర నాయకులు రాజయ్య,,మార్క శ్రీనివాస్ గౌడ్, కనకయ్య రజక, తోట్ల పరచురాములు ముదిరాజ్, రిటైర్డ్ కానిస్టేబుల్ శ్రీశైలం వీరశైవ సంఘం నాయకులు ప్రశాంత్, సిరిసిల్ల ఇన్చార్జ్ నాగభూషణం,రైల్వే మాజీ ఉద్యోగి ఏలే బాబురావు, సిరిసిల్ల నాయకులు ఏలే బాలకృష్ణ, బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు ఏరుకొండ హైమావతి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భారత మురళీధర్ , యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మడత కిషోర్, కరీంనగర్ జిల్లా మహిళా ఇన్చార్జి సామలపల్లి లక్ష్మీ ,సీనియర్ మహిళా నాయకులు ప్రసన్న, జంగోని స్వరూప, బీసీ రాజాధికార సమితి వ్యవస్థాపక సభ్యులు దామర కొండ కొమరయ్య, ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ అధ్యక్షులు జూలూరు రమేష్ గౌడ్, ఉత్తర తెలంగాణ కోఆర్డినేటర్ బుర్ర కుమార్ గౌడ్, బిసి నాయకులు సంతోష కురుమ, మహబూబ్నగర్ జిల్లా మాజీ సర్పంచ్ శాంతి నాయక్, యూత్ కోఆర్డినేటర్ సాయి, కామారెడ్డి జిల్లాసోషల్ మీడియా ఇంచార్జి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడం తీవ్రంగా ఖండిస్తున్నాము

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు తెలంగాణ తల్లికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేయలేదా?...**

**అప్పుడు గుర్తుకురాని తెలంగాణ తల్లి రూపం ఇప్పుడే ఎందుకు గుర్తొస్తుంది**

**మదర్ డైరీ డైరెక్టర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి**






హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి (ఏలే భాస్కర్). : గడిచిన పది సంవత్సరాల కెసిఆర్ పాలనలో తెలంగాణ తల్లి తలపై కిరీటం ధరించి, నేను ఎవరికీ బానిసను కాను అని, స్వతంత్రంగా నిలబడి ఉండి, పోచంపల్లి చేనేత ఎరుపురంగు పట్టు చీరతో ఉద్యమానికి, పోరాటానికి ప్రతీకగా, అమ్మతనానికి ప్రతిరూపంగా ఆకుపచ్చ రవికను ధరించి ఉండి, కుడిచేతిలో ధాన్యపు కంకులు పెట్టుకొని అందరికీ అన్నంపెట్టే అన్నపూర్ణ దేవిలా ఉండి, ఎడమ చేతిలో పూల అలంకరణతో కూడిన బతుకమ్మతో, నడుముకు వడ్డాణం ధరించి తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంలా నిండు మనసుతో దేవతలా ఉండేది అని మదర్ డైరీ డైరెక్టర్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రచ్చ లక్ష్మీ నరసింహ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కానీ ప్రస్తుతం కబంధ హస్తాలలో చిక్కుకొన్నందున, కిరీటం లేదు, ఎందుకంటే డిల్లీ కి బానిస కాబట్టి, చేతిలో బతుకమ్మ లేదు ఎందుకంటే స్వేచ్ఛతో కూడిన బతుకులు కావు కాబట్టి, ఉన్న కంకులు వండి పెట్టలేను ఎందుకంటే డిల్లీకి పంపాలి కాబట్టి, చెయ్యి గుర్తుకు ఓటేసిన పాపానికి ఈ ఐదేండ్లు ఎట్లనో గట్ల గడపండి అంటూ ఉత్త చెయ్యి చూపిస్తూ దిగాలుగా ఉంది అని లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు.

# 8 నెలల్లో ఇంటింటికీ ఇంటర్నెట్

**రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలకు హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ తీసుకొస్తాం**

**టీ-ఫైబర్ ఆధ్వర్యంలో తక్కువ ధరకే టీవీ, ఇంటర్నెట్, ఫోన్ సేవలు అందిస్తాం**

**ప్రయోగాత్మకంగా 3 గ్రామాల్లో ఇంటర్నెట్ సేవల ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్‌బాబు**



హైదరాబాద్: టీ-ఫైబర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లోని అన్ని ఇళ్లకు వచ్చే 6-8 నెలల్లో తక్కువ ధరకే హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్ ఇంటర్నెట్ కనెక్టివిటీతోపాటు డిజిటల్ సేవలను అందుబాటులోకి తీసుకురానున్నామని పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు ప్రకటించారు. దీనివల్ల ప్రతి ఇంట్లో టీవీ, ఇంటర్నెట్, టెలిఫోన్‌తోపాటు కంప్యూటర్ ఆధారిత అన్ని రకాల సేవలు అందుబాటులో వస్తాయన్నారు. ఇప్పటికే అన్ని గ్రామాలకు ఫైబర్ ఆప్టిక్ కేబుల్ నెట్‌వర్క్ ఏర్పాటు పనులు పూర్తికావొచ్చాయని చెప్పారు. ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో మద్దూరు (కొడంగల్ నియోజకవర్గం), సంగంపేట (అందోల్), అడవి శ్రీరాంపూర్ (మంథని) గ్రామాల్లో ప్రయోగాత్మకంగా అమల్లోకి తెచ్చిన టీ%-%ఫైబర్ ఇంటర్నెట్ సేవలను మంత్రి శ్రీధర్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామస్తులతో వర్చువల్‌గా సంభాషించి అభినందనలు తెలిపారు. అలాగే పరిశ్రమల శాఖ ప్రవేశపెట్టిన పలు యాప్‌లను ఆయన ఆవిష్కరించారు.

**ఇక 2 రోజుల్లో పంట రుణాలు....**

రైతులు పంట రుణాలు పొందడానికి ప్రస్తుతం 30 రోజుల సమయం పడుతుండగా కొత్తగా ఆవిష్కరించిన స్మార్ట్ అగ్రి క్రెడిట్ సర్వీస్ యాప్ ద్వారా కేవలం 2 రోజుల్లోనే పొందవచ్చని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అలాగే రైతులు వాయిస్ కమాండ్ ద్వారా ఎరువులు, క్రిమికీటకాల నివారణ వంటి అంశాల్లో సూచనలను సైతం పొందవచ్చని చెప్పారు. డ్రగ్స్‌పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించడానికి తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో 'మిత్ర%-%తెలంగాణ'అనే మరో యాప్‌ను తీసుకొచ్చామన్నారు. ఇక యాప్ ద్వారా మీ%-%సేవ మీ%-%సేవ విస్తరణలో భాగంగా స్టడీ గ్యాప్ సర్టిఫికెట్, పేరు మార్పు, లోకల్ క్యాండిడేట్, మైనారిటీ, ఇన్‌కమ్, క్యాస్ట్, క్రీమీలేయర్/నాన్ క్రీమీలేయర్ సర్టిఫికెట్లతోపాటు సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ ఫిర్యాదులు, వన్యప్రాణుల దాడిలో మరణించే వ్యక్తులు, పశువులకు నష్టపరిహారం, టింబర్ డిపో/సామిల్స్‌కు పర్మిట్ల జారీ/రెన్యూవల్ కలిపి మొత్తం 9 సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని శ్రీధర్‌బాబు తెలిపారు. కొత్తగా ఆవిష్కరించిన మీ%-%సేవ యాప్, 'కియోస్క్'లతో సైతం ఇప్పటికే మీ-సేవ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న 400కిపైగా సేవలను ప్రజలు పొందొచ్చని వివరించారు. టీ%-%వర్క్స్%-%బిట్స్ పిలానీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెంటర్ ఫర్ రీసెర్చ్ ఎక్సలెన్స్ ఇన్ నేషనల్ సెక్యూరిటీ(సీఆర్ఈఎన్ఎస్)ని మంత్రి ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్య అన్వేషణ, అభివృద్ధికి 'రూరల్ వర్క్స్' అనే కొత్త కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతున్నామన్నారు.

**రూ. 7,592 కోట్ల పెట్టుబడులతో 3 మెగా పరిశ్రమలు**

రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, విస్తరణకు రూ. 7,592 కోట్ల పెట్టుబడులతో ముందుకొచ్చిన 3 కంపెనీలతో మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో పరి శ్రమల శాఖ 4 పరస్పర అవగాహన ఒప్పందా (ఎంవోయూ)లు కుదుర్చుకుంది. ఆయా సంస్థల ఏర్పాటుతో 5,200 మందికి ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడారు. సీతారాంపూర్‌లో 4 గిగావాట్ల సౌర విద్యుత్ పరికరాల తయారీ పరిశ్రమను నిర్వహిస్తున్న 'ప్రీమియర్ ఎనర్జీస్'.. వ్యాపార విస్తరణలో భాగంగా రూ. 1,950 కోట్లతో సోలార్ ఇంగాట్స్ అండ్ అల్యూమినియం ప్లాంట్ ఏర్పా టు చేసేందుకు, మరో రూ. 3,342 కోట్ల పెట్టుబడితో 4 గిగావాట్ల సోలార్ పీవీ టాప్కాన్ సెల్, 4 గిగావాట్ల సోలార్ పీవీ టాప్కాన్ మాడ్యూల్స్ తయారీ యూనిట్ల స్థాపనకు ముందుకొచ్చిందన్నారు. అలాగే రూ. 1,500 కోట్లతో 'లెన్స్‌కార్ట్'ప్రపంచంలోనే అతిపెద్ద కళ్లద్దాలు, అనుబంధ ఉత్ప త్తుల తయారీ హబ్‌ను ఫ్యాబ్‌సిటీలో ఏర్పాటు చేయనుందని వివరించారు. ఆజా ద్ ఇంజనీరింగ్ సంస్థ ఘణపూర్‌లో రూ. 800 కోట్లతో సూపర్ అల్లాయ్ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనుందని చెప్పారు. రాష్ట్రంలో ప్రగతిని అడ్డుకోవడానికి చాలా మంది విషప్రచారం చేసినా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు తాము తెచ్చిన పాలసీకి విశేష స్పందన లభిస్తోందన్నారు. రాష్ట్రంలో త్వరలో 2 వేల ఎకరాల్లో రూ. 1,500 కోట్లతో కొత్తగా 12 మినీ ఇండస్ట్రియల్ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు శ్రీధర్‌బాబు తెలిపారు.



# విద్యార్థులు భయం వీడితే జయం మనదే

## ::: ప్రముఖ సైకాలజిస్ట్ గంప నాగేశ్వరరావు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలలో ఆదివారం రోజు విజయతార అనే ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సైకాలజిస్ట్ ఉత్తమ కమ్యూనికేషన్ అవార్డు గ్రహీత గంప నాగేశ్వరరావు పాల్గొని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, వేర్వేరుగా ప్రత్యేక కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమలోని భయాన్ని వీడితే జయం మనదే అని, సెల్ ఫోన్ కు టీవీకి, చాటింగ్ కు దూరంగా ఉండాలని, ఏ రోజు పనిని ఆ రోజు పూర్తి చేసుకునేలా ప్రత్యేక సమయం సారిణి ఏర్పాటు చేసుకోవాలని, 24 గంటల సమయాన్ని దేనికి ఏ విధంగా కేటాయించుకోవాలో విద్యార్థులకు సూచించారు. పరీక్షా సమయంలో సరిగా చదవాలని విద్యార్థులకు తెలిపారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ ..ప్రతి తల్లిదండ్రి పిల్లలతో సమయం కేటాయించాలని, పిల్లలను అతిగారాభంగా చూడకూడదని, వారికి ఎట్టి పరిస్థితుల్లో సెల్ ఫోన్ ఇవ్వవద్దని, మంచిని తెలియజేయాలని, చెడు చేస్తే మందలించాలని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం పాఠశాల యాజమాన్యం గంప నాగేశ్వరరావును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్, అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# సీఎం కప్ గ్రామీణ క్రీడా పోటీలు ప్రారంభం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సీఎం కప్ గ్రామీణ క్రీడా పోటీలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కోరుకంటి రవి కుమార్ పాల్గొని విద్యార్థుల చేత పరిచయ కార్యక్రమం చేసి, అనంతరం మాజీ ఎంపీటీసీ మోర వెంకటేశ్వర్లు- విజయలక్ష్మి, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి కోరు కంటి రవికుమార్ కు చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ ఆటలను వ్యాయమ ఉపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, కోటేశ్వరరావు కబడ్డీ, కో-కో, వాలీబాల్ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ శేఖర్, మాజీ ఎంపీటీసీ మోర వెంకటేశ్వర్లు-విజయలక్ష్మి మిట్టపల్లి రాజేందర్, వేముల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# 'మంచు' కుటుంబంలో హైడ్రామా

వేగవంతం చేశాం. పోర్టల్ నిర్వహణను గతంలో ఓ అంతర్జాతీయ సంస్థకు అప్పగించారు. దాన్ని ఈ ఏడాది డిసెంబర్ 1నుంచి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్ఐసీకి అప్పగించాం. ధరణి మాడ్యూల్స్ తగ్గిస్తున్నాం. పహాణీలో ఇదివరకు 33 కాలమ్స్ ఉండేవి. వాటిని 11 నుంచి 13 వరకే పరిమితం చేస్తున్నాం. ఇకపై ఆన్‌లైన్‌లో దరఖాస్తు మొట్టుకున్న ప్రతి ఆర్జీదారు సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తాం. ధరణి సమస్యల పరిష్కారానికి ఈ ఏడాది మార్చి 1 నుంచి 15 వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించాం. గతంలో పెండింగ్‌లో ఉన్న 2.46 లక్షల దరఖాస్తులతో పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహించగా వచ్చిన 1.38 లక్షల దరఖాస్తుల్లో చాలావరకు పరిష్కరించాం. కొత్తగా ఆర్వోఆర్-2024 చట్టం సిద్ధమైంది. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ఉభయ సభల్లో ఈ బిల్లును ఆమోదింపజేసి అమలు చేస్తాం. 'గ్రామాల్లో రెవెన్యూ పాలనకు అధికారులుండేవారు. గత ప్రభుత్వం వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేసింది. దీంతో పెద్ద సంఖ్యలో రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రతి గ్రామానికీ ఓ రెవెన్యూ అధికారిని నియమిస్తున్నాం. రాష్ట్రంలో 10,954 రెవెన్యూ గ్రామాలున్నాయి. సంక్రాంతి తర్వాత ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారి ఉంటారు. ఇదివరకు పనిచేసిన వీఆర్వో, వీఆర్ఏలకు ప్రత్యేకంగా పరీక్ష నిర్వహించి గ్రామాలకు తిరిగి పంపిస్తాం. ప్రజాపాలనలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తొలివిడత 4.5లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. బీఆర్ఎస్ పాలనలో పూర్తికాకుండా పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను ప్రజా ప్రభుత్వం పూర్తి చేస్తుంది..'అని మంత్రి చెప్పారు, ప్రజాపాలన విజయోత్సవాల తర్వాత జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి చర్చిస్తామని, ఆ తర్వాత సీఎంతో జరిగే మరో సమావేశంలో నిర్ణయం తీసుకుంటామని అన్నారు.

# సరిహద్దు భద్రతకు యాంటీ-డ్రోన్ యూనిట్

వాహనాల ముప్పు పెరుగుతోందని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశం కనిపిస్తోందని పేర్కొన్నారు. అందుకే సరిహద్దుల్లో శత్రుదేశాల డ్రోన్లను గుర్తించి, ధ్వంసం చేయడానికి యాంటీ%-%డ్రోన్ యూనిట్ నెలకొల్పాలని నిర్ణయించినట్లు స్పష్టంచేశారు. సరిహద్దు భద్రతా దళాలు, రక్షణ శాఖ, పరిశోధన సంస్థలు, డీఆర్‌డీఓ భాగస్వామ్యంతో దీన్ని తీసుకురాబోతున్నట్లు వివరించారు. రాజస్తాన్‌లో ఆదివారం సరిహద్దు భద్రతా దళం(బీఎస్ఎఫ్) 60వ రైజింగ్ డేలో అమిత్ షా పాల్గొన్నారు. బీఎస్ఎఫ్ జవాన్లను ఉద్దేశించి ప్రసంగించారు. లేజర్‌తో పనిచేసే యాంటీ%-%డ్రోన్ గన్ మౌంటెడ్ వ్యవస్థను ఇప్పటికే ప్రవేశపెట్టామని, దీంతో సత్ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. పంజాబ్‌లో భారత్%-%పాకిస్తాన్ సరిహద్దుల్లో ఈ వ్యవస్థ అమల్లో ఉందని అమిత్ షా పేర్కొన్నారు. అధికారిక గణాంకాల ప్రకారం.. 2023లో భారత్%-%పాకిస్తాన్ సరిహద్దుల్లో భారత సైన్యం 110 డ్రోన్లను కూల్చివేసింది, కొన్నింటిని స్వాధీనం చేసుకుంది.

# నేటి నుంచి అసెంబ్లీ

అంశాలపై ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు బీఆర్ఎస్ వ్యూహాలు పన్నుతోంది. ఇక రాష్ట్ర ప్రభుత్వం హామీల అమల్లో విఫలమైందంటూ చార్జిషీట్లు ప్రకటించిన బీజేపీ.. ఆయా అంశాలను, ప్రజా సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించేందుకు ఏర్పాట్లు చేసుకుంటోంది. ఇక హైదరాబాద్ నగరంలో జరుగుతున్న అభివృద్ధిపై చర్చించాలని కోరాలని ఎంఐఎం భావిస్తోంది. శాసనసభ శీతాకాల సమావేశాల్లో రికార్డ్ ఆఫ్ రైట్స్ (ఆర్వోఆర్)%-%2024 చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఆర్వోఆర్%-%2020 చట్టానికి పలు సవరణలు చేసి దీనిని రూపొందించింది. 'హైడ్రా'కు చట్టబద్ధత కల్పించనుంది. మహిళా యూనివర్సిటీ, ట్రిపుల్ ఐటీ బిల్లులు కూడా సభ ముందుకు రానున్నాయి. ఇక రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన అనంతర కార్యాచరణ, స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్ల అంశంపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం ఉంది. రైతు రుణమాఫీ జరిగిన తీరును, రైతు భరోసా విధివిధానాలను అసెంబ్లీ వేదికగానే ప్రకటించే అవకాశాలు ఉన్నాయి.

# తెలంగాణ స్క్వాష్ రాకెట్ అసోసియేషన్ అధ్యక్షునిగా బి రవి ఏకగ్రీవ ఎన్నిక

మహేశ్వరం ప్రతినిధి వార్త మిర్రర్ డిసెంబర్ 8 : 2024 ,2028 కాలానికి గాను నిర్వహించిన తెలంగాణ స్క్వాష్ రాకెట్ అసోసియేషన్ ఎన్నికల్లో బి రవి రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల పర్యవేక్షకులుగా స్క్వాష్ రాకెట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నుంచి పి మురళీధరన్ మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ నుండి రంగారెడ్డి జిల్లా డిఎస్డివో వెంకటేశ్వరరావు రావడం జరిగింది. అన్ని పోస్టులకు ఒకే నామినేషన్ రావడంతో ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు బి రవి మాట్లాడుతూ స్క్వాష్ క్రీడను రాబోయే రోజుల్లో అసోసియేషన్ సభ్యుల సహకారంతో రాష్ట్రంలో విస్తృతంగా ప్రమోట్ చేయాలని పాఠశాల స్థాయిలో కళాశాల స్థాయిలో కూడా ఈ క్రీడకు సంబంధించిన టాలెంట్ హంట్ నిర్వహించి ప్రతిభ గల స్క్వాష్ క్రీడాకారులను గుర్తించి వారికి సరైన శిక్షణను అసోసియేషన్ ద్వారా అందించి రాష్ట్రానికి మరియు దేశానికి ప్రాతినిధ్యం వహించేలా తగిన చర్యలు తీసుకుంటామని తెలపడం జరిగింది




# సామాన్యులకైనా ప్రముఖులకైనా బాల్య స్నేహితుల కలయిక అపురూపమే!

### వారంలో ఒక గంట

### చిన్ననాటి మిత్రులతో కలవడం ఆనందం- ఆరోగ్యం

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : చిన్ననాటి స్నేహితులు (ఎస్.ఎస్.సి) 95–96 బ్యాచ్ స్నేహితులు" వారానికి ఒక గంట " ఉదయం కలిసి వ్యాయామాలు, యోగాసనాలు, వేయడం, చిన్ననాటి జ్ఞాపకాలను పంచుకుంటూ సరదాగా గడపడం, ఉదయం వేళ తేనీరు సేవిస్తూ సంతోషంగా గడుపుతున్నారు. (ఎస్ ఎస్ సి) 95–96 బ్యాచ్ స్నేహ యూత్ సభ్యులు స్నేహితులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. డా, రమేష్ సాగర్, డా, మారగోని వెంకటేశం, డా, సుదర్శన్ రెడ్డి, పెద్ద గోని వెంకటేష్, అంతటి జంగయ్య, కుంభం శ్రీనివాస్ రెడ్డి , మెంగబాలకృష్ణ, పట్నం వెంకటేష్ గౌడ్, పాక సత్యనారాయణ యాదవ్, కొండూరు భాస్కర్ గుప్త,




# కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్న ఏమి సాధించారు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు

### మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 08 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి లో కందాల రంగారెడ్డి స్మారక భవనంలో మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ రైతంగం విషయంలో రైతు రుణమాఫీ, రైతు భరోసా, గిట్టుబాటు ధర, బోనస్ విషయంలో రైతులు ఆందోళన గురవుతా ఉన్నారని అన్నారు. ఇంతవరకు ధరణి సమస్య పరిష్కారం కాలేదని అన్నారు.మహిళలకు 2500, సిలిండర్ సబ్సిడీ పూర్తిస్థాయిలో అమలు కావడం లేదని అన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తే వాళ్లకు పట్టిన గతే వీళ్లకు పడుతుందని అన్నారు.కేంద్రంలోనున్న బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చిన తర్వాత ప్రభుత్వంలోని అన్ని రంగాలను ధ్వంసం చేస్తుందని ప్రజల మధ్యన మత విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నారని అన్నారు.ఇలాంటి పరిస్థితులలో సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ జిల్లా మహాసభలు చౌటుప్పల్ ఉద్యమ కేంద్రంగా జరుగుతా ఉన్నాయని ప్రజా వ్యతిరేక విధానాలపై చర్చ, ప్రజా సమస్యలపై తీర్మానాలు చేసుకొని ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు. కమ్యూనిస్టుల పోరాటాల ద్వారానే అసమనతో లేని సమాజం వస్తుందని అని అన్నారు. డిసెంబర్ 15,న చౌటుప్పల్ లో



భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నామని డిసెంబర్ 16, 17,తేదీలలో ప్రతినిధుల సభ ఉంటుందని అన్నారు.. ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మీడియా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి,ఎండి పాషా,బండారు నరసింహ, సిపిఎం నాయకులు పల్లె మధు కృష్ణ, రాగిరి కిష్టయ్య, బొజ్జ బాలయ్య, ఆదిమూలం నందీశ్వర్,బోయ యాదయ్య పాల్గొన్నారు..

# డిసెంబర్ 15 న సిపిఎం పార్టీ భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు నరసింహ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 08 : భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు యాదాద్రి భువనగిరి సిపిఎం మూడో జిల్లా మహాసభ డిసెంబర్ 15 న చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఆటో ప్రచార రథాన్ని ప్రారంభించిన సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బండారు నరసింహ విజయవంతం చేయాలని కోరారు. తనంతరం మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మూడు రోజులు చర్చలు జరిపి కార్యాచరణ రూపొందిస్తారని అన్నారు.ఈ బహిరంగ సభకు జిల్లావ్యాప్తంగా ఉన్న సిపిఎం పార్టీ నాయకులు వేలాది మంది హాజరవుతారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు తడక మోహన్, పల్లె మధుకృష్ణ,ఆదిమూలం నందీశ్వర్, చెన్నబోయిన వెంకటేశం,కొండే శ్రీశైలం,కందగట్ల ఆనంద్, తీగుళ్ల శ్రీనివాస్ సప్పిడి రాఘవరెడ్డి,ఇట్టబోయిన శేఖర్, భిమగోని బాలరాజు, గజ్జి పాండు పాల్గొన్నారు.




# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ డిసెంబర్ 08 వార్త మిర్రర్ : దేవరకొండ నియోజక వర్గంలో ప్రజలు ప్రమాదవశాత్తుతో బాధపడుతూ మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న నిరుపేద కుటుంబాలకు చేయుతనిస్తూ పలువురు మండలానికి చెందిన వివిధ గ్రామంలోని 100 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన సుమారు 52లక్షల రూపాయల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆపద సమయంలో అత్యవసరంగా అప్పు చేసి వైద్యం చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుంది అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం అందిస్తోందని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం పెద్దపీట వేస్తున్నారని వారు అన్నారు.వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు యేటా సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో వందలాది మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా చెక్కులు అందించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు పిఏసిఎస్ కొంద్ర శ్రీశైలం యాదవ్,చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు హన్మంతు వెంకటేష్ గౌడ్,మాజీ ఎంపీపీలు దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, సర్వయ్య యాదవ్,




గోవింద్ యాదవ్,బిక్కు నాయక్, సీనియర్ నాయకులు తిప్పర్తి రూక్మా రెడ్డి,తెర సత్యనారాయణ రెడ్డి,యుగంధర్ రెడ్డి, సురేందర్ రెడ్డి,వైస్ ఎంపీపీ కసార్ల వేంకటేశ్వర్లు,మండల పార్టీ అధ్యక్షులు బద్య నాయక్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ పున్నబోయిన భూదేవి సైదులు,మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్ యాదవ్, గడ్డం వెంకటయ్య,కో ఆప్షన్ సభ్యులు సాదిక్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, మాజీ పాప నాయక్, ముచ్చర్ల గిరి, సర్పంచ్ శ్రీను నాయక్, రంగయ్య,యువ నాయకులు కేతావత్ రమేష్ నాయక్, బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్ , మకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



### కాప్రాలో ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు

కాప్రా భర్త మిర్రర్ డిసెంబర్08:కాప్రా సర్కిల్ లోని నిర్మల్ నగర్ లో ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా జరిగాయి.మాజీ కౌన్సిలర్ రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ప్రజా పాలన విజయోత్సవాలకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఏడాది కాలంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పడిన ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ,అభివృద్ధి పథ కాలను గురించి ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి వివరించారు. కార్యక్రమంలో కార్పొ రేటర్ స్వర్ణ రాజ్ శివమణి,మాజీ కౌన్సిలర్ రాజేందర్,కాప్రా డివిజన్ అధ్యక్షుడు నాగశేషు, మేడ్చల్ మల్కాజిగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విట్టల్ నాయక్, గుణశేఖర్, ధర్మేందర్, మల్లారెడ్డి,శ్రీధర్,రాజు,శ్రీకాంత్,శ్రీహరి,సంతోష్ చారీ,సతీష్ యాదవ్, జగదీష్, శ్రీకాంత్, సంతోష్,మనోజ్,జీవన్, ప్రశాంత్, ఇమ్రాన్, చంద్, ప్రదీప్, తదితరులు పాల్గొన్నారు.



### చిలువేరు దేవమ్మ కుటుంబానికి స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక చేయూత

#### మరో మారు మానవతా దృక్పథం చాటుకున్న రాపర్తి సురేష్‌గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన చిలువేరు దేవమ్మ గారు నిన్న సాయత్రం మరణించగా ఇట్టి సమాచారాన్ని తెలుసుకొని మానవతా దృక్పథంతో స్పందిచి స్ఫూర్తి విద్యా సంస్థల చైర్మన్, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ 5000/– ఆర్థిక సహాయాన్ని దేవమ్మ కుటుంబ సభ్యులకు అందజేయాలని తెలిపారు ఇట్టి ఆర్థిక సహాయాన్ని రాసాల వెంకటేష్ సాగర్ చేతుల మీదుగా ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు. బిఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం, లారీ బిక్షం, ఎడ్ల సత్తయ్య, బొడ్డుపల్లి గాలయ్య,ఉప్పల శ్రీను,జక్కిడి యాదిరెడ్డి,చిలువేరు శంకర్, నర్సిహ్మా,కుమార్ తదితరులు పాల్గొన్నారు.



### పచ్చిపాల వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బి కే యాదవ్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బద్దుల మురళీకృష్ణ యాదవ్

వార్త మిర్రర్, సంస్థాన్ నారాయణపురం : సంస్థాన్ నారాయణపూర్ మండలం మహమ్మదాబాద్ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పచ్చిపాల (చిన్న) పాపయ్య కూతురు ప్రియాంక– శివ రాజ్ యాదవ్ వివాహం గుడిమల్కాపురంలోని బాలాజీ ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి బి కె యాదవ్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బద్దుల మురళీ కృష్ణ యాదవ్, అనంత్ యాదవ్, మాజీ ఉప సర్పంచ్ సమర సింహ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ నల్లబోతు చైతన్య యాదవ్, మహిపాల్ రెడ్డి లు పాల్గొని నూతన వధువరుల ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం లో చిలుకం వెంకటేష్, శరత్, శ్రీకాంత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ సంస్కృతి, అస్తిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి దాడి చేసేందుకు సిద్ధమయింది

### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి ( గణేష్ సాగర్) : దాదాపు 60 ఏండ్ల పాటు తెలంగాణ ప్రాంతాన్ని నిలువెత్తునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.మరోసారి తెలంగాణ సంస్కృతిని రూపుమాపేందుకు కుట్రలు చేస్తోంది. అందుకు నిలువెత్తు నిదర్శనం.నేటి రేవంత్ సర్కార్ రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహమే. తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన తెలంగాణ తల్లి విగ్రహ రూపం మొత్తాన్ని మార్చేశారు. తెలంగాణ సంస్కృతికి ఎంతో నిదర్శనమైన బతుకమ్మను లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ రూపొందించింది. దీంతో రేవంత్ సర్కార్‌పై తెలంగాణ మేధావి లోకం, కవులు, రచయితలు, కళాకారులు తీవ్ర స్థాయిలో నిప్పులు చెరుగుతున్నారు. అని అన్నారు. బతుకమ్మ లేకుండా విగ్రహం తయారీ ఉద్దేశ్యమేంటి..? తెలంగాణ ఉద్యమంలో ఆడబిడ్డలను ఏకం చేసిన బతుకమ్మను లేకుండా ఎలా చేస్తారు..? తెలంగాణ సంస్కృతిలో ప్రధానమైనది బతుకమ్మ కాదా..? తెలంగాణ తల్లి విగ్రహం చేతులెత్తి మొక్కేలా ఉండాలా..? లేక ఓ సాధారణ ప్రతిమలా ఉండాలా..? దైవత్వం ఉట్టిపడే తెలంగాణ తల్లి విగ్రహానికి చేయి గుర్తు తల్లి విగ్రహం ప్రత్యామ్నాయమా..? రేవంత్‌కు సోయిలేకపోతే మంత్రులకు, నేతల కన్నా సోయి లేదా..? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మేధావులు ప్రశ్నిస్తున్నారు. అని తెలిపారు యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్

# ఘనంగా భవాని మాత రియల్ ఎస్టేట్ అధినేత బండి మహేష్‌గౌడ్ 42వ జన్మదిన వేడుకలు

### బండి మహేష్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ, బిఆర్ఎస్ నాయకులు, గౌడ సంఘం రాష్ట్ర నాయకులు





యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : భూధాన్ పోచంపల్లి మాజీ గౌడ సంఘం అధ్యక్షులు, భవాని మాత రియల్ ఎస్టేట్ అధినేత, బిఆర్ఎస్ జిల్లా నాయకులు, బండి మహేష్ గౌడ్ 47 వ పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులతో పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, బండి మహేష్ గౌడ్ మిత్రులు, బంధువులు, శ్రీ చైతన్య కాలేజీ ఆవరణలో కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు, పోచంపల్లి పట్టణ కేంద్రంలో, భాగ్యలత లో భవాని రియల్ ఎస్టేట్ అధినేత బండి మహేష్ గౌడ్, పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న అత్తాపురం నరేందర్ రెడ్డి, ఎమ్మెస్ మోటార్ అధినేత తంతారుపల్లి లింగస్వామి, మైస గోని మహేష్ గౌడ్, మచ్చేందర్, శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా తన మిత్రులు మాట్లాడుతూ పోచంపల్లి గౌడ సంఘం అధ్యక్షుడిగా పనిచేసి గౌడ సామాజిక వర్గం బలోపేతానికి కృషి చేశారని అన్నారు, కల్లు గీత వృత్తిదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని గీత పారిశ్రామిక అభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు కేటాయించాలని, గౌడ విద్యార్థుల విదేశీ విద్యకు ఆర్థిక సహాయం అందించాలని, ప్రభుత్వానికి ఎన్నో వినతులు అందజేశారని తెలిపారు, బిఆర్ఎస్ పార్టీ కృషి చేస్తూ పైళ్ల శేఖర్ రెడ్డి ముఖ్య అనుచరుడుగా పేరు తెచ్చుకున్న బండి మహేష్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మాట్లాడుతూ పుట్టినరోజు వేడుకల్ని కుటుంబ సభ్యులతో, మిత్రులతో సరదాగా గడపాలని తెలిపారు, ప్రతి ఒక్కరూ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై ముందుండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బండి మహేష్ గౌడ్ బంధుమిత్రులు పాల్గొన్నారు



### శ్రీ బాలాజీ రామకృష్ణ(వెంకటేశ్వర స్వామి)

## దేవాలయ నూతన కమిటీ నియామకం

### ::: నూతన అధ్యక్షులుగా నాగిళ్ల రామచంద్రం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 08 : చౌటుప్పల పట్టణంలో వలిగొండ రోడ్డులో గల శ్రీ బాలాజీ రామకృష్ణ(వెంకటేశ్వర స్వామి)దేవాలయం నూతన కమిటీని దేవాలయ వ్యవస్థాపక అధ్యక్ష,సభ్యులు మరియు పుర ప్రముఖుల సమక్షంలో నూతన కార్యవర్గాన్ని నియమించారు,నూతన అధ్యక్షులుగా నాగిళ్ల రామచంద్రం, ఉపాధ్యక్షులు, ఊదరి శ్యామ్ సుందర్,ప్రధాన కార్యదర్శిగా ఊదరి శంకర్,కానుగు శేఖర్ ముదిరాజ్, ప్రచార కార్యదర్శి తోర్పునూరి మల్లేష్,సాంస్కృతిక కార్యదర్శిగా ఎలుకరాజు నాగరాజు (మల్లేష్) ఇతర సభ్యులను నియమించారు.అనంతరం నూతన కమిటీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు వెన్ రెడ్డి రాజు ను కలిశారు. వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపి,దేవాలయ అభివృద్ధికి తన సహకారం ఉంటుందాని అలాగే పట్టణంలోని ప్రముఖులు సహకరించి త్వరలో జరగబోయే కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించాలని నూతన కమిటీకి సూచించారు

# దళిత హక్కుల, శాంతి పరిరక్షణ విభాగం అమెరికన్ ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న ధర్మారపు శ్రీకాంత్




సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8. : అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా విశ్వవిద్యాలయం లో నిర్వహించిన సందర్భంగా విద్యార్థి దశలో దళిత హక్కుల పరిరక్షణ కోసం, దళిత విద్యార్థుల యొక్క హక్కుల కోసం పోరాడడమే కాకుండా రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ మనపై జరుగుతున్న అన్యాయాలపై, వ్యవస్థలో దళితులకి అవగాహన కల్పించడం కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించిన దళిత విద్యార్థి నాయకుడు, యువ న్యాయవాది ధర్మారపు శ్రీకాంత్ కు ఐక్యరాజ్య సమితి మెంబెర్, అంతర్జాతీయ పార్లమెంట్, ఆసియాకు విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి, ఇంటర్నేషనల్ కోర్ట్ ఆఫ్ జస్టిస్ అండ్ హ్యూమన్ చైర్ హోల్డర్, హక్కుల ప్రముఖ శాస్త్రవేత్త అండ్ వ్యవస్థాపక ఛైర్మన్, ఏ యు జి పి/యు ఎన్ యు జి పి యు ఎస్ ఎ యొక్క చీఫ్ రెక్టర్ అండ్ డిప్లొమాటిక్ మిషన్ అండ్ యుఎన్ డిజిఓ యూఎస్ఏ ఛైర్మన్, మానవ హక్కులు అండ్ రాజ్యాంగ హక్కులు, యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ఆక్స్‌ఫర్డ్ హయ్యర్ అకాడమీ గవర్నర్ హెచ్.ఇ. ప్రొఫెసర్ డాక్టర్ మధు కృష్ణన్ చేతుల మీదుగా అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అమెరికన్ ఎక్సలెన్స్ అవార్డు- దళిత హక్కుల, శాంతి పరిరక్షణ విభాగం లో ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా అవార్డ్ అందుకున్నారు. ధర్మారపు శ్రీకాంత్ (యువ న్యాయవాది) మాట్లాడుతూ%ా% ఈ అవార్డ్ ఇవ్వడంతో నాకు అదనంగా బాధ్యతలను పెంచారని కాబట్టి భారత రాజ్యాంగ పరిరక్షణకు అలాగే , అంబేద్కర్ భావజాలాన్ని వ్యాప్తి చేయడం కోసం మరింత కృషి చేస్తూ, మానవ హక్కులు పౌర హక్కులుగా మారాలంటే పౌరుడు చైతన్యం కావాలన్నారు. ఆ దిశగా కృషి చేస్తామని తెలిపారు. పౌరులు రాజ్యాంగాన్ని ప్రామాణికంగా తీసుకొని జీవించేలా అవగాహన కల్పించడం కోసం కృషి చేస్తామని పౌరుడి జీవనం రాజ్యాంగం మీద ఆధార పడాలి అంబేద్కర్ ఆశయంతో ముందుకు సాగాలి అని పిలుపు ఇచ్చారు.దీనికి గాను మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా సభాధ్యక్షులు గడ్డం అశోక్ కు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు. ఈ అవార్డ్ తీసుకున్న వారిలో మేధావులు, ప్రొఫెసర్స్, ఎన్జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

## 6 గ్యారెంటీలు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ

### సంస్థాన్ మండలం బిజెపి ఓబీసీ అధ్యక్షులు సుర్వి వెంకటేష్‌గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను నిండా ముంచిందని సంస్థాన్ నారాయణపురం బిజెపి ఓబీసీ అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్, విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తుంగలో తొక్కారు.అమలు కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టి అనగారిన వర్గాల ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. గత సంవత్సరం క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రెండు లక్షల రుణమాఫీ చేస్తాం లక్ష రూపాయలు లోన్ ఉన్న వాళ్ళు వెంటనే బ్యాంకు కు వెళ్లి రెండు లక్షల లోన్ తీసుకోండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని రైతులను మభ్య పెట్టి రైతుల ఓట్లు దండుకోని రైతులను నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరం గడిచిన 40 శాతం మంది రైతులకు కూడా రుణ మాఫీ కాలేదు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడతారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం మాట్లాడతాడో ఆయన కే తెలియదు అన్నారు, అధికారం చేపట్టిన వెంటనే కళ్యాణ లక్ష్మి కింద ప్రతి ఆడబిడ్డ కు తులం బంగారం. ఒక లక్ష రూపాయలు నగదు అందజేస్తాం అని ఆడబిడ్డను మోసం చేశాడని అన్నారు. ప్రతి ఆడబిడ్డ కు రూ"2500 రూపాయలు నగదు అందజేస్తాం అని ఆడబిడ్డలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని, నిరుద్యోగులకు రూ"4000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులను నిండా ముంచిన ప్రభుత్వం అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల బిజెపి ఓబీసీ అధ్యక్షులు సుర్వి వెంకటేష్ గౌడ్

# ప్రజాపాలన ముసుగులో నిర్బంధ పాలన బీఆర్ఎస్వీ

### సర్కార్ తప్పిదాలను ప్రశ్నిస్తున్నందుకే అక్రమ కేసులు

### బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం శివ



సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8 : ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వేదికగా చేపట్టిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాటం శివ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అంటేనే కాంగ్రెస్ సర్కార్ భయపడి పోతుందన్నారు.అక్రమంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఇందిరమ్మ పాలన అంటే నిర్బంధ పాలన అని కాంగ్రెస పార్టీ మరోసారి రుజువు చేసిందని తెలిపారు. తెలంగాణలోనే ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని మండిపడ్డారు.ప్రశ్నించే గొంతులను అణచివేయాలనే ఇలాంటి చర్యలకు కాంగ్రెస్ పార్టీ పాల్పడుతుందన్నారు.ఎలాంటి ఎన్ని కేసులు పెట్టిన సరే తప్పకుండా కాంగ్రెస్ తప్పిదాలను, వారి అక్రమాలను ప్రజల్లోకి తీసుకుని వెళతామని స్పష్టం చేశారు. పోలీసులను అడ్డు పెట్టుకుని సీఎం రేవంత్ రెడ్డి నిర్బంధ పాలన చేస్తున్నారని విమర్శి ంచారు. ప్రజాపాలన విజయోత్సవాలు కాకుండా నిర్బంధ పాలన విజయోత్సవాలను కాంగ్రెస్ సర్కార్ నిర్వహిస్తే వారికి సరిపోతుందన్నారు. ప్రతిపక్ష ఎమ్మెల్యేలు ప్రభుత్వం తప్పిదాలను ప్రశ్నిస్తే తెలంగాణలో తప్ప దేశంలో ఎక్కడ అక్రమ కేసులు బనాయించలేదన్నారు. కాంగ్రెస్ తప్పిదాలను,ప్రజలకు ఇస్తామన్న హామీలను జరుగబోయే అసెంబ్లీ సమావేశాలలో బిఆర్ఎస్ నిలదీస్తారనేభయంతోనే నాయకులను నిర్బంధాలకు గురి చేస్తుందని ఇలాగే నిర్బంధాలు కొనసాగితే అసెంబ్లీ సమావేశాలను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మన అశోక్ యాదవ్,రాంబాబు,మల్లేష్ ముదిరాజు,సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని వీరాపూర్ ,ఇటిక్యాల, ఒడ్డేలింగాపూర్, తాట్లవాయి 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలకు సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని రాయికల్ ఏఈ తుమ్మల నవీన్ (ఆపరేషన్), ఒడ్డే లింగాపూర్ ఏఈ రాజేశం (ఆపరేషన్)లు ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

## లాలాపేట్‌లో కన్నుల పండుగగా అయ్యప్పస్వామి మహాపడిపూజ




సికింద్రాబాద్,వార్త మిర్రర్ డిసెంబర్ 8 ...లాలాపేట్ ఇందిరానగర్ లో అయ్యప్ప స్వాములు శ్రీనివాస్, ముఖేష్ నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ వైభవంగా నిర్వహించారు. భక్తుల అయ్యప్ప శరణు ఘోషతో ప్రాంగణాలు, పరిసరాలు మారుమోగాయి. అయ్యప్ప స్వామి మాలదారులు భజనలతో ఓరెత్తించారు. రమేష్ గుప్త గురుస్వామి భజన పాటలు భక్తులను ఆలరించింది. పడి పూజలో చేపట్టిన అభిషేక ఘట్టం కమనీయంగా కొనసాగింది. మణికంఠుని నామస్మరణతో.. రంగురంగుల పూలతో 18 మెట్లను సుందరంగా అలంకరించి పడి వెలిగించారు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. పడిపూజలో కుటుంబ సభ్యులు వెంకట రమణ, కేతన్, గురు స్వాములు మహేష్, శ్రీను, రవి సింగం, వెంకటేష్, హరి, గోవర్ధన్, వీరప్ప, బొట్టు వెంకటేష్, అయ్యప్పలు జగన్ రెడ్డి స్వామి తో పాటు పెద్ద ఎత్తున అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.



## అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో సబితా ఇంద్రారెడ్డి

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. డిసెంబర్ 8 : మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ ఎస్విఆర్ గార్డెన్ లో నిర్వహిస్తున్న బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్లెం ఎల్లారెడ్డి సోదరుడి అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి , చిగురింత పెద్ద నరసింహారెడ్డి , కోఆప్షన్ సభ్యుడు గుండోజి రఘునందన్ చారి ,అత్తాపురం శ్రీనివాసరెడ్డి, అరవింద్ గౌడ్, హరి గౌడ్,తిమ్మని గిరేష్, అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, సమిరెడ్డి వెంకటరెడ్డి, ఏనుగు రామిరెడ్డి సిద్దాల బీరప్ప, పోరెడ్డి వెంకటరెడ్డి, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## బాంసేఫ్,రాష్ట్రీయ మూలవాసి సంఘ్ 41వ, భారత్ ముక్తి మోర్చా 14వ,జాతీయ సమావేశాల కరపత్రాల ఆవిష్కరణ

మిర్యాలగూడ , డిసెంబర్ 8:-( వార్త మిర్రర్) : బాంసేఫ్ రాష్ట్రీయ మూలవాసి సంఘ్ 41వసంయుక్త జాతీయ సమావేశాలు ఈనెల 18, 19న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు బీహార్ రాష్ట్రంలోని గయా జిల్లాలో ఔరా తాడ్ రైస్ మిల్లు ప్రక్కన మటిహానీ బోధిగయాలో జరుగుతాయని అలాగే భారత్ ముక్తి మోర్చా14వ జాతీయ సమావేశాలు ఈనెల 20 నుండి 22 వరకు జరుగుతాయని విజయవంతం చేయాలని ఆదివారం వారం కరపత్రాలను మిర్యాలగూడ పట్టణంలోని బహుజన ముక్తి పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం బహుజన ముక్తి పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీరిశాల శ్రీనయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వజ్రగిరి అంజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బడుగు, బలహీన వర్గాల వారికి విజ్ఞప్తితో బాంసెఫ్ అనుబంధ సంఘాల కార్యకర్తలకు, మూలనివాసి బహుజన సమాజానికి చెందిన విద్యార్థులకు,యువకులకు, మహిళలకు, మేధావులకు, కార్మికులకు, కర్షకులకు సామాజిక మార్పును కోరే వారు కార్యక్రమానికి విజయవంతం చేయవలసిందిగా ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు.సమావేశంలో తెలంగాణ రాష్ట్ర బీసీ మహిళా సంఘం సంక్షేమ కార్యదర్శి బంటు కవిత, ఆది మూలవాసి గిరిజన మహిళ పోరాట కార్యకర్త బుజ్జి పాల్గొన్నారు.



# ప్రభుత్వ వైద్యాధికారులను లెక్కచేయని ఆర్ఎంపీ సీతయ్య

## వైద్య ఆరోగ్య ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా శ్రీ వెంకటేశ్వర క్లినిక్

- దర్జాగా శ్రీ వెంకటేశ్వర క్లినిక్ లో బెడ్లు వేసి సెలైన్ అందిస్తున్న ఆర్ఎంపి
- ప్రభుత్వ వైద్యాధికారులు పట్ల అసభ్య పదజాలం
- వైద్య ఆరోగ్య అధికారులు మేము ఇచ్చే తాయిలాలకు దాసోహం
- మెడికల్ షాప్ యాజమాన్యంతో కుమ్మక్కైన శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆర్.ఎం.పి
- అమాయక ప్రజల ఆరోగ్యంతో ఆటలాడుతున్న ఆర్.ఎం.పి
- శ్రీ వెంకటేశ్వర క్లినిక్ పై చర్యలు తీసుకునే వైద్యాధికారులు ఎక్కడ?

**సూది బిళ్ళ మాదే.......**
**వైద్యం కూడా మాదే......అంటూ పేద ప్రజలకు మధ్య తరగతి ప్రజలను జలిగల్లా పీక తింటున్న ఆర్ఎంపీ వైద్యుడు**

**అర్హత అనుభవం లేకుండా వైద్య సేవలంటూ మెడికల్ షాపులను నిర్వహించుకుంటూ వైద్యం చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు**

**దేవరకొండ డిసెంబర్ 08 వార్త మిర్రర్**

ఆర్ఎంపీ వైద్యుడు ప్రధమ చికిత్స మాత్రమే చేసి మెరుగైన వైద్యం కోసం ప్రభుత్వ వైద్యశాలలకు పంపాలి. కానీ కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బహిర్గతంగా ఇష్టానుసారంగా ప్రభుత్వ నియమ నిబంధనలను తుంగలో తొక్కుతూ దేవరకొండ లోని ప్రధాన సెంటర్ స్థానిక బస్టాండ్ లో శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆర్ఎంపి వైద్యుడు హాస్పటల్ నడిపిస్తున్న వైనం. ఆస్పత్రిలో నియమ నిబంధనలకు విరుద్ధంగా సెలైన్ బాటిల్ ఎక్కిస్తూ వైద్య సేవలను అందించడంలో ఎంబిబిఎస్ డాక్టర్ ను మించిపోయాడు. శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆర్ఎంపీ వైద్యశాలలోనే మెడికల్ షాపు ఉండడం విశేషం. చిన్న జ్వరం వచ్చిందని వెళ్ళిన సూది మందు బిళ్ళ వేస్తూ 100 నుండి 500 రూపాయలు వసూలు చేస్తున్నారు. అలా రెండు మూడు రోజులు ఆర్ఎంపీ వద్ద సూది మందు బిళ్ళ తీసుకుంటూ రోగాలను పెద్దగా చేసుకొని అప్పుడు కార్పొరేట్ వైద్యశాలలకు వైద్యం కోసం వెళితే అప్పటికే భయంకరమైన మలేరియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్ లతో మంచం పడుతున్నారు. అది ఎలాంటి జ్వరం అని తెలుసుకోకుండానే శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆర్ఎంపీ వైద్య సేవలు అందించడం మధ్యతరగతి ప్రజల పాలిట శాపంగా మారింది.





**మెడికల్ షాపులో అండదండతోనే రెచ్చిపోతున్న శ్రీ వెంకటేశ్వర క్లినిక్**

మెడికల్ షాప్ ల అండర్దండతోనే దేవరకొండ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆర్ఎంపి వైద్యుడు అడ్డగోలు వైద్యం చేస్తూ అమాయకులను అడ్డంగా దోచుకుంటున్న మెడికల్ షాప్ యజమాన్యం ఆర్ఎంపి వైద్యుడు. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆర్ఎంపి వైద్యుడికి కనీసం నియమ నిబంధనలు పాటించకుండా మెడికల్ షాప్ యజమాన్యం అడ్డగోలుగా వ్యాపారం చేస్తూ అమాయక ప్రజలను దోచుకోవడంలో ముందుంది. కనీస నియమ నిబంధనలు ప్రభుత్వ ఆరోగ్య వైద్య విధాన పరిషత్ సూచించిన నిబంధనలకు విరుద్ధంగా మెడికల్ షాప్ వారితో కుమ్మక్కై శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆర్ఎంపి వైద్యుడు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న తీరు పట్ల ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు. యదేచ్ఛగా మెడికల్ షాప్ యాజమాన్యం ఆర్ఎంపి వైద్యునికి సకల మర్యాదలు ఆ క్లినిక్ సంబంధించిన అద్యభావనానికి అద్దె చెల్లిస్తూ ఆయనకు అవసరమైన సకల మర్యాదలు ఎప్పటికప్పుడు చేయడంలో మెడికల్ షాప్ యజమాన్యం ముందు వరుసలో ఉందండడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అమాయక ప్రజల కష్టాన్ని వారి చెమటను రక్తంగా పిలిచే ఇలాంటి జలగలను ఏ ప్రభుత్వ ఉన్నతాధికారి పర్యవేక్షించి చర్యలు తీసుకుంటారో చూడాలి మరి...!!!!!

**వైద్య ఆరోగ్య ఉన్నతాధికారులను లెక్కచేయని ఆర్ఎంపి**

వైద్యం పేరు చెప్పి అమాయక ప్రజలను అడ్డంగా దోచుకుంటున్న శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆర్ఎంపి వైద్యుడు. బహిర్గతంగా కార్పొరేట్ స్థాయిలో సేవలందిస్తామంటూ అమాయక ప్రజల దగ్గర సొమ్ము చేసుకుంటూ నా ఆర్ఎంపి వైద్యుడు. దేవరకొండ పట్టణంలో శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆర్ఎంపి వైద్యుడికి అధికారి అన్న మర్యాద లేదు మర్యాదతో పాటు భయం కూడా లేదు. అసలు అధికారులు అంటే కనీస విలువ కాదు కదా పేరు చెప్తేనే మా లంచాలకు సంకలు నాకుతున్న వైద్యాధికారులకు ఏం చెప్పుకుంటావో చెప్పుకో అంటూ పాత్రికేయ మిత్రులు ప్రశ్నించగా పాత్రికే మిత్రులపై దురుసు ప్రవర్తన మీరేం చేయలేరంటూ అమర్యాదగా మాట్లాడడం శ్రీ వెంకటేశ్వర క్లినిక్ ఆర్ఎంపి వైద్యుడికే చెల్లింది. ప్రభుత్వ వైద్యాధికారులు ఒక ఆర్ఎంపి దృష్టిలో ఇంత దిగజారుడు స్థాయిలో ఉన్నారంటే వైద్యాధికారుల సేవలు వారి చర్యలు ఏ రీతిలో ఉన్నాయో ప్రజలకు అర్థమవాల్సిన అవసరం ఎంతో ఉంది. ఇలాంటి అమర్యాదాలేని అసంఘటిత ఆర్.ఎం.పి వైద్యుదుని అడ్డుకునే డివిజన్ స్థాయి వైద్య ఆరోగ్య అధికారులు లేరా లేక జిల్లాస్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ అధికారుల కనుసనల్లోనే ఈయన అమాయక ప్రజలకు ఆర్ఎంపి వైద్యుడిగా సేవలందిస్తున్నాడా..

ప్రభుత్వ పరమైన ఆరోగ్యశాఖ అధికారులు అంటే ఆ ఆర్ఎంపి వైద్యుడికి ఎందుకంత లెక్కలేని తనం వారికి మాట్లాడుతున్నారా లేక అందరూ లోనూ ఈయన ప్రత్యేకత ఏమిటి ప్రభుత్వ అధికారులు అంటే అంత చిన్నచూపు ఉన్న ఈ అమర్థ్యద లేని ఆర్ఎంపిని అడ్డుకునే ప్రభుత్వ బలమైన చర్యలు తీసుకొని కట్టడి చేసే అధికారులు కరువయ్యారా.....!!!





## షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌పై కాంగ్రెస్ అదిష్టానం చర్యలు తీసుకోవాలి

### వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ అధ్యక్షులు ఎం.నవీన్‌రావు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8... షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ పై కాంగ్రెస్ అదిష్టానం చర్యలు తీసుకోవాలని, పోలీస్ ఉన్నతాధికారులు ఆయన పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ అధ్యక్షులు, బిజేపీ రాష్ట్ర నాయకులు ఎం. నవీన్ రావు డిమాండ్ చేశారు. వెలమ సామాజిక వర్గంపై వివాదాస్పద వాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వ్యాఖ్యల పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెలమ వెల్ఫేర్ అసోసియేషన్ హైదరాబాద్ ఈస్ట్ ఆద్వర్యంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే శంకర్ వాఖ్యలను నిరసిస్తూ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొదట భారీ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే శంకర్ తమ సామాజిక వర్గంపై అసభ్య పదజాలంతో దూశిస్తూ వెలమ కులస్తులను అంతుచూస్తానని బెదిరించడం ఆయన ఆహాంకారానికి నిదర్శనం అన్నారు. ఆయనపై కాంగ్రెస్ అదిష్టానం చర్యలు తీసుకోవాలని, పోలీసు ఉన్నతాధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శంకర్ వాఖ్యల వల్ల మా మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. ఆయన వాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయనపై విచారణ జరిపి చట్ట పర మైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## శాంతినగర్‌లో ఘనంగా అయ్యప్పపడిపూజ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 8 : శాంతినగర్ లో నాగయ్య గురుస్వామి, హరిగురు స్వామి నివాసంలో అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి భక్తిశ్రద్ధలతో శాస్త్ర యుక్తంగా పూజలు నిర్వహించారు. నేత్రపర్వంగా జరిగిన అయ్యప్ప స్వామీ మహా పడిపూజలో అయ్యప్ప స్వాములు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అయ్యప్ప స్వామి అభిషేకం, పడిపూజను కన్నుల పండుగగా వీక్షించారు. అయ్యప్ప నామస్మరణతో ఆ ప్రాంతమంతా మారుమ్రోగింది. స్వాములు, భజన బృందం పాడిన పాటలు ఆలరించాయి. ఈ పూజలో గురు స్వాములు గణేష్ యాదవ్, ఎల్ఎల్ బి శ్రీనివాస్, లక్ష్మణ్, ప్రదీప్, రాజు, శ్రీను, సిద్దు, సంతోష్, విజయ్, సందీప్, సంజయ్ గద స్వామి, కన్నె స్వాములు రుషి, సుమన్, సాయి తోపాటు పెద్ద సంఖ్యలో అయ్యప్ప స్వాములు, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## నీరుపేద కుటుంబానికి ఆసరాగా నిలిచిన యువమోర్చా నేత గూడూరు మంజునాథ్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గంటిల పద్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది,వారి కుటుంబాన్ని బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి గూడూరు మంజు నాథ్ రెడ్డి పరామర్శించి. 100 కేజీల బియ్యాన్ని అందజేసీ మనోధైర్యాన్ని ఇచ్చారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి నిరుపేద కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు చేయడానికి నేను ముందుంటానని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో పాలకుర్ల లింగస్వామి,పాలకుర్ల సాయి,మరసాని సాయి,బత్తిని అజయ్, ఏనుగు శివ,చదురువెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు




## శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ జ్యోతి రఘురాంరెడ్డి

శంకర్‌పల్లి : డిసెంబర్ :8:(వార్త మిర్రర్) : శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయానికి రంగారెడ్డి జిల్లా కోర్టు పబ్లిక్ పాసిక్యూటర్ జ్యోతి రఘురాం రెడ్డి దంపతులు ఉదయం ఆలయానికి చేరుకున్న వీరికి అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం, అభిషేకాల అనంతరం పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ పాసిక్యూటర్ జ్యోతి మాట్లాడుతూ పురాతనమైన శివాలయాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. ఆలయ ఛైర్మన్ గోపాల్ రెడ్డి వారిని స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించి, స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు హనుమంతు, అన్నదాన ఛైర్మన్ దర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ స్వప్న మోహన్, ఆలయ అర్చకులు ప్రమోద్, గోపాల్, మాజీ అధ్యక్షులు శేఖర్ రెడ్డి ఉన్నారు.



# మల్లాపురంలో ఉపాధ్యాయులకు తూతూ మంత్రంగా షోకాజ్ నోటీసులు



**ఒకే రోజులో షోకాజు నోటీసులను సెటిల్మెంట్ చేసిన మండల విద్యాధికారి**

- జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి ఆశీస్సులతో విధులోకి ఉపాధ్యాయుడు
- పాఠశాలల్లోనే విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థుల సమక్షంలో సెటిల్మెంట్
- పాఠశాలలో ఉపాధ్యాయుల లేక రోడ్లపై ఆడుకుంటున్న విద్యార్థులు
- ఉద్యోగం రాకముందుకు ఒక లెక్క,ఉద్యోగం వచ్చాక ఒక లెక్క
- పాఠశాలను మూసివేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న అక్రమ డిప్యూటేషన్‌లు
- చదువును రాజకీయంగా మార్చిన రాజకీయ నేతలకు తొత్తులుగా మారిన ఉపాధ్యాయులు
- ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా ఉపాధ్యాయులు





పీ.ఏ.పల్లి డిసెంబర్ 08 వార్త మిర్రర్ : పిల్లల చదువుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ జిల్లా విద్యాధికారులతో కుమ్మక్కై,మండల విద్యాధికారి ఆశీర్వాదాలతో పాఠశాలకు ఆలస్యంగా హాజరు కావడం, ఇదేందని ప్రశ్నించిన విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల విద్యార్థులు సాకులు చెప్పినట్టు కొంచెం ఆలస్యమైందని సర్దు చెప్పడం కూడా వారికి చెల్లింది. ఇదంతా చోద్యం చూస్తున్న విద్యాధికారులు మాత్రం నీటిపై బుడగల రూపంలో షోకాజు నోటీసులు ఇవ్వడం వెంటనే విధుల్లోకి ఆహ్వానించడం కూడా వారికి చెల్లింది. పెద్ద అడిశర్లపల్లి మండలం మల్లాపురం గ్రామం లో ఉపాధ్యాయులను విద్యార్థుల తల్లిదండ్రులు నిలదీసిన ఘటన శనివారం చోటు చేసుకుంది. మల్లాపురం ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం నాడు ఉదయం 9 గంటల వరకు హాజరు కావాల్సిన ఉపాధ్యాయులు ఉదయం 10:30 నిమిషాలకు విధులకు హాజరుకాగా మరొక ఉపాధ్యాయుడు విధులకు హాజరు కాలేదు. మల్లాపురం పాఠశాలలో చదువుతున్న 27 మంది విద్యార్థులు రోడ్లపై తిరుగుతున్నడంతో అది గమనించిన విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాలకు వెళ్లి చూడగా ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి మమతలు పాఠశాలకు హాజరు కాలేదు. విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్థానిక ఎంఈఓ కు ఫిర్యాదు చేయగా అజ్మాపురం కాంప్లెక్స్ హెడ్మాస్టర్ తో మల్లాపురం పాఠశాలకు చేరుకొని విచారణ చేపట్టారు. పాఠశాలలో లక్ష్మారెడ్డి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న పాఠశాలకు సక్రమంగా రావడం లేదని తేలడంతో శనివారం నాడు ఎంఈఓ వెంకటయ్య పాఠశాల ఉపాధ్యాయ లక్ష్మారెడ్డికి షోకాజు నోటీసులను జారీ చేశారు.

**జిల్లా విద్యాధికారి పర్యావేక్షణలో**
**తూతూమంత్రంగా షోకాజు నోటీసులు**
**ఒకే రోజులో షోకాజు నోటీసుల సెటిల్మెంట్ చేసిన ఎంఈఓ**

జిల్లా విద్యాధికారి, మండల విద్యాధికారి విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మల్లాపురం గ్రామంలో ని పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న లక్ష్మారెడ్డికి శనివారం నాడు షోకాజు నోటీసులు జారీ చేశానని ఎంఈఓ వెంకటయ్య తెలపగా అదే రోజు విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డి మండల విద్యాధికారి వెంకటయ్య కు తనను క్షమించమని మరొకసారి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా లిఖితపూర్వకంగా వ్రాసి ఎంఈఓ కు అందజేయగా వెంటనే జారీచేసిన షోకాజు నోటీసుకు అర్థం పరమార్థం లేకుండా పోయింది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఒకేరోజు షోకాజు నోటీసులు ఇచ్చి అదే రోజు జిల్లా ఉన్నతాధికారి పర్యవేక్షణలో విచారణ జరిపి వాటి సంబంధిత ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాల్సినప్పటికీ అదే జిల్లా విద్య అధికారి ఆశీస్సులతో మండల విద్యాధికారి వెంకటయ్య మల్లాపురం పాఠశాలలో పనిచేస్తున్న లక్ష్మారెడ్డికి యధాతథంగా విధులలో చేరాలని ఆదేశాలు ఇవ్వడం గమనార్హం. అంతేకాకుండా మల్లాపురం పాఠశాలలో పనిచేస్తున్న మరొక ఉపాధ్యాయురాలు మమత శనివారం నాడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడికి సెలవు అనుమతి తీసుకోకుండా పాఠశాలకు హాజరు కాలేదని విషయం కూడా బయటకు పొక్కింది. వీరందరినీ పాఠశాలలోనే ఎంఈఓ ఆధ్వర్యంలో విషయం బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకొని ఇలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవాలని ఉపాధ్యాయులకు ఎంఈఓ సూచించడం ఆశ్చర్యం. విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన మమతను వేరే పాఠశాలకు పంపిస్తానని సోమవారం నుండి వద్దిపట్ల నుండి మరొక ఉపాధ్యాయుడు మల్లాపురం పాఠశాలలో విధులు నిర్వర్తిస్తారని మండల ఎంఈఓ వెంకటయ్య తెలపడం గమనార్హం. మల్లాపురంలో ఉపాధ్యాయులు లక్ష్మారెడ్డికి చివరి అవకాశం ఇస్తున్నామని పాఠశాల ప్రారంభం అయ్యే సమయానికి ఉపాధ్యాయులు రాకపోతే మరొకసారి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నీతులు చెప్పడం కూడా ఆశ్చర్యం. అదేవిధంగా ఎటువంటి ప్రభుత్వ నియమ నిబంధనలు లేకుండా ఎంఈఓ జిల్లా విద్యాధికారుల కనుసలలో అక్రమ డిప్యూటేషన్లు చదువు చెప్పేది ఒకచోట విద్యార్థులు లేరని మూసివేసిన పాఠశాలలపై విధులు వేరే ఒకచోట నిర్వర్తిస్తూ మూసివేసిన పాఠశాల నుండి జీతభత్యాలు తీసుకుంటున్న ఉపాధ్యాయులు ఎందరో. ఇదంతా సంబంధిత అధికారుల కు తెలియడం లేదా లేక తెలిసిన తెలియనట్టు ఉంటున్నారో వారికే తెలుసు మరి..

### నిబంధనలకు విరుద్ధంగా డిప్యూటేషన్లు రాజకీయ నాయకుల, ఉన్నత అధికారుల అండదండలు

విద్యార్థి దశలో ప్రాథమిక విద్య విద్యార్థులకు ఎంతో ప్రామాణికం. చిన్న వయసులోనే విద్యాబుద్ధులు నేర్పడం ఉపాధ్యాయులకు ఎంతో బాధ్యతాయుతమైన బాధ్యత అయినప్పటికీ సమయానుసారం హాజరు కావలసిన ఉపాధ్యాయులే హాజరుకాకుండా విద్యార్థులు మొదటగా పాఠశాలకు హాజరుకాగా వారి తర్వాత లేటుగా లేటెస్ట్ గా విధులకు హాజరవుతున్న ఉపాధ్యాయులు. ఇలాంటి ఉపాధ్యాయుల వల్ల విద్యార్థి దశ ప్రాథమిక స్థాయిలోనే అంతమవ్వడానికి చెడిపోవడానికి ఉపాధ్యాయులే కారణమవుతున్నారు. ఉపాధ్యాయుల సాకులు చెబుతూ విధులకు హాజరు కాకపోవడం వారి ఇష్టానుసారంగా పాఠశాల దురభారంగా ఉందంటూ అక్రమ డిప్యూటేషన్లు వేయించుకోవడం వాటి వల్ల గ్రామాలలో విద్యా ప్రాముఖ్యత విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిసినప్పటికీ ప్రభుత్వ పాఠశాలలో సరైన విద్యార్థులు లేకపోవడం పట్ల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు మొగ్గుచూపుడం కూడా ఉపాధ్యాయుల చలువేనని చెప్పాలి మరి. అంతేకాకుండా పాఠశాల దూరంగా ఉందని చెప్పి ఒకచోట పదిమంది విద్యార్థులు ఉండటం నచ్చకను వారి కనుసనలలో మూసివేసిన స్కూలు మండలంలో చాలా ఉన్నాయి. ఉపాధ్యాయ వృత్తికి న్యాయం చేయడంలో కొంతమంది ఉపాధ్యాయులు అహర్నిశలు కష్టపడి విద్యార్థులను ఉన్నత శిఖరాల దిశగా అడుగులు వేసే విధంగా విద్యాబుద్ధులు చెబుతున్నప్పటికీ మరొకరు ఉద్యోగం వచ్చాక ఒక లెక్క ఉద్యోగం రాకముందుకు ఒక లెక్క అనే నానుడితో విధుల పట్ల నిర్లక్ష్యం నిర్లజ్జగా వహిస్తూ రాజకీయ నాయకుల అండదండలు జిల్లా మండల ఉన్నతాధికారుల ఆశీస్సులతో విధులకు హాజరు కాకుండా ప్రభుత్వ నుండి జీతాలు పొందే ఉపాధ్యాయులు ఎందరో. అంతా చోద్యం చూస్తున్న జిల్లా ఉన్నతాధికారులు సంబంధిత మండల అధికారులు.

# హన్మకొండ జిల్లా సగర సంఘం ఎన్నికలలో సతీష్ సగర ప్యానల్ ఘనవిజయం

**ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర**

**ఎన్నికల ప్రత్యేక పర్యవేక్షకులుగా గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్**





హనుమకొండ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : హనుమకొండ జిల్లా సగర సంఘం ఎన్నికలలో నలుబోల సతీష్ సగర ప్యానల్ ఘన విజయం సాధించింది. అధ్యక్షులుగా రాచమల్ల శ్రీనివాస్ పై నలుబోల సతీష్ సగర, ప్రధాన కార్యదర్శిగా సీత రాజ్ కుమార్ పై కురుమండ్ల కుమారస్వామి సగర, కోశాధికారిగా నలుబోలా రవికుమార్ పై మంగునూరి రఘులు విజయం సాధించారు.ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన ఓట్ల ప్రక్రియ పూర్తి శాతం ఓటర్లు పాల్గొని విజయవంతంగ వారి ఓటు హక్కుని వినియోగించుకున్నారు. ఈ ఎలక్షన్ కి ఎన్నికల రిటర్నింగ్ అధికారిగ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర బాధ్యతలు నిర్వహించారు ఎన్నికల ప్రత్యేక పర్యవేక్షకులుగా రాష్ట్ర సగర సంఘం గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమార స్వామి సగర , ఉపాధ్యక్షులు మోడల ఆంజనేయులు సగర , రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి లు బంగారి ఆంజనేయులు సగర, కనుగంటి శ్రీనివాస్ సగర, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర , రాష్ట్ర సగర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర , గ్రేటర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారామ్ సగర వ్యవహరించడం జరిగినది పెద్ద ఎత్తున సగర బంధువులు ఓటింగ్ లో పాల్గొని ఎన్నికలు సజావుగ జరిగేలా కృషి చేశారు

## అది చార్జిషిట్ కాదు..పదేళ్ల పాలన డిశ్చార్జ్ రిపోర్ట్

**బీఆర్ఎస్ చార్జిషిట్‌పై మంత్రి పొంగులేటి ఫైర్**

హైదరాబాద్: పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని తిరిగి గాడిున పెట్టడంలో ప్రజా ప్రభుత్వం విజయం సాధించిందని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణం, సమాచార.. పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ నాయకులు ఉక్కిరిబిక్కిరవుతూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. చార్జిషీట్ అంటూ ఆ పార్టీ నివేదిక విడుదల చేసిందని, కానీ అది పదేళ్ల బీఆర్ఎస్ పాలన డిశ్చార్జ్ రిపోర్ట్ అని ఎద్దేవా చేశారు. ఆదివారం సచివాలయంలో రెవెన్యూ, హౌసింగ్, సమాచార..పౌరసంబంధాల శాఖల ప్రగతి నివేదికల విడుదల సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో వ్యవస్థలన్నీ ధ్వంసం చేశారని, మొత్తంగా తుగ్లక్ పాలనను తలపించి ప్రజలను తీవ్ర భయాందోళనకు గురి చేశారని పొంగులేటి ఆరోపియిచారు. ప్రజల స్వేచ్ఛను హరించారని, పోలీసులను కార్యకర్తల్లా వాడుకున్నారని ధ్వజమెత్తారు. ధర్నాచౌక్‌ను ఎత్తివేసి ప్రజాస్వామ్యానికే తలవంపులు తెచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లు మంత్రిగా పనిచేసిన హరీశ్‌రావుకు ఇంకా జ్ఞానం రాలేదన్నారు. 'ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ధరణిని ప్రక్షాళన చేసే ప్రక్రియను వేగవంతం చేశాం. పోర్టల్ నిర్వహణను గతంలో ఓ అంతర్జాతీయ సంస్థకు అప్పగించారు. దాన్ని ఈ ఏడాది డిసెంబర్ 1నుంచి కేంద్ర ప్రభుత్వ పరిధిలోని ఎన్ఐసీకి అప్పగించాం. ధరణి మాడ్యూల్స్ తగ్గిస్తున్నాం. పహాణీలో ఇదివరకు 33 కాలమ్స్ ఉండేవి. వాటిని 11 నుంచి 13 వరకే పరిమితం చేస్తున్నాం.



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక చేయూత

**::: బిజెపి రాష్ట్ర నాయకులు.. ముచ్చర్ల జనార్దన్ రెడ్డి**

కల్వకుర్తి ఊర్కొండ డిసెంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఊర్కొండ మండలం బొమ్మరాసిపల్లి గ్రామంలో అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆనెగళ్ళ నాగేష్ గౌడ్ ఆర్థిక పరిస్థితి తెలుసుకున్న వెంటనే తక్షణమే స్పందించి గ్రామ బిజెపి నాయకుల ద్వారా ఆర్థిక సహాయంగా రూ"5000 రూపాయల ఆర్థిక సహాయం అందించిన వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.



## ఆరు గ్యారెంటీలు 66 మోసాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ

కల్వకుర్తి డిసెంబర్ 8 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఆరు గ్యారెంటీలు 66 మొసాలతో గదెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలను నిండా ముంచిందని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి విమర్శించారు. వాళ్ళు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా తుంగలో తొక్కారు.అమలు కాని హామీలు ఇచ్చి అధికారం చేపట్టి అనగారిన వర్గాల ప్రజలను ముప్పుతిప్పలు పెడుతున్న కాంగ్రెస్ పార్టీ కి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. గత సంవత్సరం క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రెండు లక్షల రుణమాఫీ చేస్తాం లక్ష రూపాయలు లోన్ ఉన్న వాళ్ళు వెంటనే బ్యాంకు కు వెళ్లి రెండు లక్షల లోన్ తీసుకోండి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రెండు లక్షల రుణమాఫీ చేస్తాం అని రైతులను మభ్య పెట్టి రైతుల ఓట్లు దండుకోని రైతులను నట్టేట ముంచిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం అన్ని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంవత్సరం గడిచిన 40 శాతం మంది రైతులకు కూడా రుణ మాఫీ కాలేదు అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం లో ఒక్కో మంత్రి ఒక్కో మాట మాట్లాడతారు. ఇక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం మాట్లాడతాడో ఆయన కే తెలియదు అన్నాడు. అధికారం చేపట్టిన వెంటనే కళ్యాణ లక్ష్మి కింద ప్రతి ఆడబిడ్డ కు తులం బంగారం. ఒక లక్ష రూపాయలు నగదు అందజేస్తాం అని ఆడబిడ్డను మోసం చేశాడని అన్నారు. ప్రతి ఆడబిడ్డ కు రూ"2500 రూపాయలు నగదు అందజేస్తాం అని ఆడబిడ్డలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని, నిరుద్యోగులకు రూ" 4000 రూపాయలు నిరుద్యోగ భృతి ఇస్తానని నిరుద్యోగులను నిండా ముంచిన ప్రభుత్వం అన్నారు.కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా ప్రతి ఎకరాకు నీళ్ళు అందిస్తానని దొంగ హామీలు ఇచ్చి గెలిచిన కసిరెడ్డి నారాయణాయ రెడ్డి.తట్ట మట్టి కూడా తియ్యలేదు అని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ర్యాలీ సమావేశంలో ఎండ గట్టారు. నలుగురు ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు ముఖ్యమంత్రి అభ్యర్థి ప్రచారం చేయించి.కోట్ల రూపాయలు ఖర్చు చేసి నా పై ఎన్నికల్లో గెలుపొందిన కసిరెడ్డి నారాయణాయ రెడ్డి నియోజకవర్గం లో బలుగు బలహీన వర్గాల చిన్న సన్న కారు రైతుల పొలాలు కబ్జాలు చేస్తూ దేవాలయానికి సంబంధించిన భూములు అక్రమ రిజిస్ట్రేషన్ చేయించుకుని కోట్ల రూపాయలు సంపాదించాడు అని అన్నారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి బిఆర్ఎస్ పార్టీ కి తగిన బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. సీనియర్ నాయకుడు, గుర్రాల భూపాల్ రెడ్డి, రాఘవేంద్ర, దుర్గాప్రసాద్, శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పంచలోహ విగ్రహాల దొంగ అరెస్ట్

### 1,79 వేల నగదు స్వాధీనం: డిఎస్పి రాజశేఖర్‌రాజు





మిర్యాలగూడ, డిసెంబర్ 8:- (వార్త మిర్రర్ ప్రతినిధి) మిర్యాలగూడ రూరల్ స్టేషన్ పరిధిలోని గణేష్ నగర్ లో ఈ నెల 6 రాత్రి 9.30 గంటలు 11.30 గంటల మధ్యలో ఒక గుర్తు తెలియని దొంగ శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయం గర్భగుడిలో చోరికి పాల్పడిన దొంగను అరెస్టు చేసి పంచలోహ విగ్రహాలు, రూ.1.79లక్షలు స్వాధీనం చేసుకున్నామని మిర్యాలగూడ డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక పోలీసు సబ్ డివిజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గర్భగుడి గ్రిల్స్ కు వేసిన ఉన్న తాళం పగులగొట్టి, గుడిలోని పంచలోహ ఉత్సవ విగ్రహాలు పార్వతి, శంకరుడు, చండీశ్వరుడు, పార్వతీ మూలవిరాట్ షతారం, 4 గ్రాముల రెండు బంగారు పుస్తెలు దొంగిలించుకొని పోయినారని ఇచ్చిన దరఖాస్తు అండర్ సెక్షన్ 331(4),305 బిఎన్ఎస్ లో కేసు నమోదు చేసి జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవర్ ఆదేశాలమేరకు తన పర్యవేక్షణలో మిర్యాలగూడ రూరల్ సిఐ కె. వీరబాబు, ఎస్.ఐ పి.లోకేశ్ పరిశోదన ప్రారంభించారన్నారు. కేసు దర్యాప్తులో భాగంగా గుడి దగ్గరలో బిగించి ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించి గుడిలో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి ఆనవాళ్లతో నిఘా ముమ్మరం చేసినారని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు ఆదివారం తెల్లవారుఝామున 5 గంటలకు ఆలగడప టోల్-గేట్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా గణేశ్ నగర్ శివాలయంలో దొంగిలించిన విగ్రహాలు, రెండు పుస్తెలు, అన్నీ తెల్లని బస్తా సంచిలో కనబడకుండా పండ్ల ట్రే లో పెట్టుకొని నెంబరు లేని టీవీఎస్ ఎక్స్ఎల్ బండిపై కోదాడ వైపుకు వెళ్తున్న వ్యక్తిని పట్టుకున్నారని తెలిపారు. నిందితుడు ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణం రాజీవ్ కాలనీకి చెందిన వాడని మిర్యాలగూడ పట్టణం బాపూజినగర్ అత్తగారింటికి వచ్చి పోతూ గతంలో ఆగస్టు నెలలో యాదగిరిపల్లి గ్రామ శివారులోని శ్రీపార్వతీ సమేత ఆగస్తేశ్వరస్వామి దేవాలయంలో రాత్రి వేళ గుడి తలుపు తాళాలు పగుల గొట్టి 4 అమ్మవారి చీరలు దొంగిలించుకొని పోయాడన్నారు. మరల గత 15 రోజుల నుండి ఇక్కడే ఉంటూ గణేశ్ నగర్ పార్వతీ సమేత రామలింగేశ్వరస్వామి గుడిలో దొంగతనం చేసినాడన్నారు. 24 గంటల వ్యవధిలోనే ఛేదించి నిందితుని పట్టుకుని, పూర్తిగా కేసు ప్రాపర్టీని స్వాధిన పర్చుకున్న రూరల్ సిఐ కె.వీరబాబు, ఎస్ఐ పి.లోకేశ్, ఏఎస్ఐ డి.రాములునాయక్, కానిస్టేబుల్స్ ఎం.సైదా నాయక్, శంకర్ లను మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించారు. మిర్యాలగూడ ఒకటో పట్టణ పోలీసు పరిధి ఇందిరమ్మ కాలనీలో ఈ నెల 4 మధ్యహ్నం జరిగిన దొంగతనంలో రూ.1,80,000లు నగదు చోరి కాగా ఒకటో పట్టణ పోలీసులు 24 గంటలలో ఛేదించి రూ.1,79,000లు నగదు రికవరీ చేసినారన్నారు. కేసును ఛేదించిన మిర్యాలగూడ ఒన్ టౌన్ సిఐ కోట కరుణాకర్, ఎస్ఐ సుధీర్ కుమార్, కానిస్టేబుల్ శ్రీనివాస్, హోలియా రవికుమార్లను మిర్యాలగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అభినందించారు.

# ప్రజాసేవకు మారుపేరు.. ఐక్యత ఫౌండేషన్

### విద్య వైద్యం ఉపాధి నా ముఖ్య లక్ష్యం.. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్ సి ఓ ఓ సుంకి రెడ్డి రాఘవేంద్రరెడ్డి



కల్వకుర్తి డిసెంబర్ 8 వార్త మిర్ర ప్రతినిధి:- కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్న సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు ఐక్యత ఫౌండేషన్ ద్వారా వివిధ గ్రామాలకు ఎన్నో సేవా కార్యక్రమాలు అందించడం జరిగింది. కల్వకుర్తి నియోజకవర్గం లోని గ్రామాలలో పట్టణాలలో పురాతన దేవాలయాలను తన సొంత డబ్బుతో పునర్ నిర్మించడం జరిగింది. నియోజకవర్గంలో మృతుల కుటుంబాలకు ప్రమాదంలో గాయపడిన వారికి అనారోగ్యాల బారిన పడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి తన వంతు ఆర్థిక సహాయం అందించడం జరిగింది జరుగుతుంది ఇదే కాకుండా పేద విద్యార్థుల పై చదువుల కొరకు తోడుపాటును అందించడం,జరిగింది. గ్రామాల్లో ఉన్న ప్రజలకు ఆరోగ్యా నికి సంబంధించి ఏదైనా అత్య వసర పరిస్థితిలో అంబులెన్సులు సమయానికి రావట్లేదని, ప్రైవేట్ అంబులెన్సులు లో వెళ్లాలంటే వేలకు వేలు ఖర్చు అవుతుందనే ప్రజల విజ్ఞప్తి మేరకు మూడు ఉచిత అంబులెన్సులు ఏర్పాటు చేసారు. కల్వకుర్తి పట్టణం,అమంగల్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులకు అనుసంధానంగా ఈ అంబులెన్సులు ఉంటాయి. కల్వకుర్తి నియోజకవర్గం అన్ని మండలాల నుంచి నెలకు సుమారు కొన్ని వందల మంది ఈ ఉచిత అంబులెన్సు సేవలు వినియోగించుకుంటున్నారు. దురదృష్టవశాత్తు,యాక్సిడెంట్ లో కాళ్ళు పోగొట్టుకొని ప్రాణాలతో ఉన్న వారికి ఆర్టిఫిషియల్ లెగ్స్ఇప్పించే కార్యక్రమం చేశారు. అనారోగ్యంతో సతమతమవుతున్న వారికి మెరుగైన వైద్యం కోసం ఆర్థిక సహాయాలు చేశారు. కేవలం ఇది సహాయం చేయడం మాత్రమే కాదు.వారి బాధను పంచుకొని కొంతమేర ధైర్యం,సంతోషం కలిగించడం అంటారు. సుంకిరెడ్డి మండల కేంద్రాల్లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరాలు కల్వకుర్తి నియోజకవర్గం లో ఎన్నో కంటిచూపు సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు ఉన్నారు.ఆర్థిక కష్టాలు,లేదా సరైన చికిత్స లేకపోవడం వంటి కారణాలతో సరైన చికిత్స చేసుకోకుండా,ఇబ్బందులు పడుతూనే ఉన్నా రు.అలాంటి కండ్లు మసకబారిన అవ్వా తాతల కష్టాలనుచూసి ఉచిత మెగా ఐక్యాంపు కార్యక్రమానికి రూపకల్పన చేసారు. కంటి వైద్య రంగం లో దేశంలోనే పేరు ప్రతిష్టలు సంపాదించిన సంస్థ - శంకర నేత్రాలయం తో కలిసి ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంటి వైద్య శిబిరం అనేది కేవలం ఒక వైద్య ప్రక్రియ మాత్రమే కాదు.ఇది చాలా మంది జీవితాలలో ఒక నూతన ప్రారంభం అని సుంకి రెడ్డి బలం గా విశ్వసిస్తారు అందరికి,టెస్టులు - కళ్లద్దాలు - ఆపరేషన్లు -ఉచిత భోజనమే కాదు మీ మీద ప్రేమ,అభిమానం,శ్రద్ధ కూడా పంచుకునే అవకాశం ఉన్న ఈ కార్య క్రమం నవంబర్ 2024 నాటికి వెల్దం డ, అమంగల్ మండల కేంద్రంలో నిర్వహించారు. సుమారు 12000 మందికు పైగా సందర్శించారు. 5000 మందికి కళ్లద్దాలు పంపిణీ చేసారు. 300 మందికి సర్జరీలు చేశారు. కల్వకుర్తి నియోజకవర్గంలో అంధత్వ నిర్మూలన లక్ష్యంగా ప్రతీ ఆరు నెలలకు ఒకసారి ఉచిత మెగా ఐ క్యాంపులు ప్రతీ మండల కేంద్రంలో నిర్వ హిస్తామని కార్యాచరణ ప్రకటించారు.

# పడమటిపల్లిలో 1999-2000 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



దేవరకొండ డిసెంబర్ 08 వార్త మిర్రర్ : ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకం. ఆట పాటలు,కష్టం సుఖం ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమే. అందరి కన్నా మన జీవితంలో చెరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న దోస్తులు.. వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివి.. పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ 23 ఏళ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో.. అలా కలిసి జ్ఞాపకాలు నెమరేసుకున్న వారే దేవరకొండ మండలం పడమటి పల్లి గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులు ఆదివారం నాడు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా వారికి విద్యా బోధనలు నేర్పించిన ఉపాధ్యాయులు పల్ల వెంకటరెడ్డి, నలమాద నారాయణరెడ్డి, నాగవరం తిరుపతిరావు లు అతిథులుగా హాజరయ్యారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ మాట్లాడుతూ చిన్ననాడు చదివి విడిపోయిన విద్యార్థులు ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో భాగస్వామ్యం చేసిన నిర్వాహకులకు శుభాకాంక్షలు మరియు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువా లతో సత్కరించి మెమొంటోలను అందజేశారు. ఈ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో 23 సంవత్సరాల క్రితం పదవ తరగతి వరకూ చదివి విడిపోయిన విద్యార్థులు ఆత్మీయ పలకరింపుల మధ్య, ఉద్వేగ భరితంగా ఒకరికొకరు ఆలింగనం చేసుకుని క్షేమ సమాచారాలు తెలుసుకొని చాలా సంతోషంగా గడిపారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో చలమంద రాయుడు, దామోదర చారి వెంకటయ్య గౌడ్ శ్రీనివాస్ గౌడ్ రాధిక శ్రీనయ్య మమత మాలతి సంధ్యారాణి శ్రీధర్ యాదయ్య శ్రీధర్ రెడ్డి రవీందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఎస్ఐ మనోహర్ బాలకృష్ణ రాజేశ్వర్ రెడ్డి శ్రీను యాదయ్య ఆర్గనైజేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ముందుగా 6 గ్యారంటీలు, అమలు చేసి ఉత్సవాలు జరుపుకోవాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి.**

**రియల్ ఎస్టేట్ 25% పెరిగిందని చెప్పడం ప్రజలను మోసగించడమే**

**మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్**




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) : కాంగ్రెస్ పార్టీ ముందుగా ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని, 420 హామీలను నెరవేర్చిన తర్వాత ఉత్సవాలు జరపాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల పక్షాన పోరాడి సీఎం అయిన పది సంవత్సరాల లో తెలంగాణలో అభివృద్ధిలో నెంబర్వన్ గా తీర్చిదిద్దారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కల్లబొల్లి మాటలు అమలు కానీ హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తన కుర్చీ గౌరవాన్ని కాపాడాలని, తన 40 సంవత్సరాల జీవితంలో ఇలాంటి సీఎంను చూడలేదన్నారు. రియల్ ఎస్టేట్ 26% పెరిగిందాని చెప్పడం ప్రజలను మోసగించడమే అన్నారు. సీఎం స్థాయి వ్యక్తీ అబద్ధాలు మాట్లాడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎస్ ఎల్ బి సి టన్నల్, బ్రాహ్మణవెల్లం ప్రాజెక్టు పనులకు శంకుస్థాపన చేసే ప్రారంభించినట్లు మాట్లాడుతున్నారని, 9 నెలల్లో సీఎంగా పూర్తిగా విఫలం చెందారని అన్నారు. బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అదృష్టవంతులని తెలంగాణను సాధించిన వ్యక్తి కెసిఆర్ నాయకత్వంలో పనిచేసినందుకు గర్వపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కార్యకర్తలు ముందుండి పోరాటం చేయాలన్నారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్ , జగదీష్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమ పథకాలపై నిలదీస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలన్నారు. మూసి పునర్జీవాన్ని ఎవరు అడ్డుకోవడం లేదని, బడ్జెట్ విషయంపైనే మాట్లాడినట్లు తెలిపారు. సంవత్సర కాలంలో 85000 కోట్ల అప్పు చేశారు... ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్... ఒక సంవత్సర కాలంలో 85 వేల కోట్ల అప్పు తీసుకువచ్చి ఎలాంటి ప్రాజెక్టు కట్టలేదని, అందుకోసం విజయోత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్ 5000 కోట్లు అప్పు తెచ్చి 50 వేల కోట్ల సంపద సృష్టించారని అన్నారు. రైతులకు 500 బోనస్, రెండు లక్షల రుణమాఫీ చేయలేదని, ఐకెపి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వలన 2300 క్వింటాలు అమ్మాల్సిన దాన్యాన్ని రైతులు కేవలం 1800 రూపాయలకే అమ్ముకుంటున్నారని అన్నారు. సీఎం కేసీఆర్ 10 సంవత్సరాల పాలన స్వర్ణ యుగంలా గడిచింది అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం సరికాదన్నారు. యాదాద్రి ఫ్లవర్ పాయింట్ కు ఇక్కడ మంత్రి కోమటిరెడ్డి అప్పుడు కమిషన్ కోసం వ్యతిరేకించారని ఆరోపించారు. ఇప్పుడు శంకుస్థాపనలు ఎలా చేస్తున్నారని, ఒకరు చేసిన పనికి మరొకరు తమ పేరు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో భువనగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ నోముల పరమేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, కుతాడి సురేష్ వల్లపు విజయ్,మాజీ ఎంపీటీసీలు రాసాల మల్లేష్ యాదవ్, సామల వెంకటేష్,పట్టణ కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి,దండ బోయిన బాలరాజ్ లు, పెంట నితీష్, తుక్కాపూర్ మాజీ సర్పంచ్ మహేందర్ రెడ్డి,బతక అశోక్,మోతే మనోహర్ పాల్గొన్నారు.



## అయ్యప్ప దీక్ష మాలధారణ స్వాముల నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం

### అన్నప్రసాద వితరణ దాతలు.. డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 08 : శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో కార్యక్రమం నిర్వహించిన ప్రియాంక హాస్పిటల్, డాక్టర్ శ్వేతప్రియాంక సుధీర్ పెళ్లిరోజు సందర్భంగా అన్నప్రసాదం నిర్వహించడం జరిగింది.వారికి కుటుంబానికి అష్ట ఐశ్వర్యాలు ఆయీరు ఆరోగ్యాలు ప్రసాదించాలి అని కురుతూ అయ్యప్పస్వామినీ మనసారా కోరుకుంటున్నాము.తనంతరం స్వాములందరు కలిసి డాక్టర్ శ్వేతా ప్రియాంక సుధీర్ గార్లను ఘనంగా సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో అన్నదానం నిర్వకులు తొర్పునూరి నరసింహ గౌడ్, సన్నిధానం గురుస్వాములు చెరకు అశోక్ గౌడ్, చెవగొని మహేష్ గౌడ్,ఐతగొని శ్రీను గౌడ్,సొవ్వాజు మల్లేష్ చారి, కళ్లెం నాగరాజు గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, పోల్దాస్ రాజు,మారగొని గణేష్ గౌడ్, చెరకు రాము గౌడ్,తోర్పునూరి మల్లేష్ గౌడ్, పబ్బు శ్రీకాంత్ గౌడ్,మలిగె రవి, ఉష్కాగుల శ్రీశైలం గౌడ్, మేకల అనిల్, దేశగొని రాజు, సన్నిధానం స్వాములు మీసాల శ్రీకాంత్, జగన్, చెరకు రాకేష్ గౌడ్,మలిగె సాయి,మార్గం శేఖర్, మోహన్ కృష్ణ,అందోజు సన్నిది చారి, మాదగోని స్వామి, హర్ష గౌడ్, ఆప్పిడి శేకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

### ::: మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య

వార్తా మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి డిసెంబర్ 08 : చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన కీ. శే. చేగూరి అంజయ్య అనారోగ్యంతో మృతిచేందారు.విషయం తెలుసుకున్న కాంగ్రేస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య,కాంగ్రేస్ పార్టీ నాయకులు బీమిడి ప్రదీప్ జీ కాంగ్రేస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో కుటుంబ సభ్యులను పరామర్శించి,10,వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు పేద ప్రజలకు అండగా ఉం టుందన్నారు. గ్రామశాఖ అధ్యక్షులు, కార్యవర్గం, దేవాలయ కమిటీ అధ్యక్షులు కార్యవర్గం, మాజీ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మరియు పాలక వర్గ సభ్యులు, కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు, పెద్దలు, యువజన కాంగ్రేస్ నాయకులు పాల్గొన్నారు.



## ఇటిక్యాల గౌడ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గౌడ సంఘం సభ్యులందరు కలిసి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా(గుర్రం) మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్, కోశాధికారి గా అనుపురం రాజా రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు గా కోటగిరి రాజేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగా నాయిని అంజయ్య, నేరెళ్ల గంగాధర్, జవ్వాజి చందు, మంత్రి మురళి, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, పల్లి గంగాధర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా అధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్ మాట్లాడుతూ గౌడ సంఘ సభ్యుల కోసం నా వంతు కృషి చేస్తానని, ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఉండాలని, నన్ను గెలిపించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ సభ్యులు, కౌండిన్య యూత్ సభ్యులు, సీనియర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..




## కుంగ్‌ఫులో విద్యార్థుల ప్రతిభ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 8 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ కనుక ప్రభాకర్ వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు లక్షెట్టిపేటలో ఆదివారం జరిగిన రాష్ట్ర స్థాయి కుంగ్ ఫు కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కనుక అఖిరణండ, యశోద సాహిత్య, స్తంభం నిత్య, పెరుమాల్ల విహారి. నలుగురు బంగారు పతకాలు సాధించగా, పెరుమాల్ల విశ్వశ్రీ వెండి పతకాన్ని సాధించింది. పతకాలు సాధించిన విద్యార్థులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమం లో మాస్టర్ కనుక ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.